www.vishalabharati.com
epaper.vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్
20 నవంబర్ 2026
సంపుటి:4 సంచిక: 312

విశాల భారతి

తెలుగు దినపత్రిక

భారత్ ప్రపంచాన్ని నడిపించే శక్తి కావాలి



- రైస్ మిల్లుల్లో రూ.2,196 కోట్ల ధాన్యం గల్లంతు
- 26 జిల్లాల్లో 300 మిల్లుల్లో విజిలెన్స్ తనిఖీలు
- రూ.6,700 కోట్ల అక్రమాలు జరిగినట్లు అంచనా
- 63 మంది మిల్లర్లపై కేసులు.. 25 మంది అరెస్ట్
- ఇప్పటివరకు రూ.1,500 కోట్లు రికవరీ

03

తెలంగాణలో వేల కోట్ల ధాన్యం మాయం

రైస్ మిల్లుల్లో రూ.2,196 కోట్ల ధాన్యం గల్లంతు
26 జిల్లాల్లో 300 మిల్లుల్లో విజిలెన్స్ తనిఖీలు
రూ.6,700 కోట్ల అక్రమాలు జరిగినట్లు అంచనా
63 మంది మిల్లర్ల పై కేసులు.. 25 మంది అరెస్ట్
ఇప్పటివరకు రూ.1,500 కోట్లు రికవరీ

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ప్రముఖ సినీ నిర్మాత, నటుడు, వ్యాపారవేత్త బండ్ల గణేష్‌కు చెక్ బౌన్స్ కేసులో న్యాయస్థానం విధించిన శిక్ష ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఒకప్పుడు భారీ సినిమాలను నిర్మించి, స్టార్ హీరోలతో సన్నిహిత సంబంధాలు కొనసాగించిన బండ్ల గణేష్.. ఇప్పుడు ఏడాది జైలు శిక్ష, రూ.95 లక్షల జరిమానా ఎదుర్కోవాల్సిన పరిస్థితి వచ్చింది. సినిమా రంగంలో సంపాదించిన గుర్తింపుతో పాటు వ్యాపారవేత్తగా కూడా తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న ఆయనకు ఈ తీర్పు పెద్ద ఎదురుదెబ్బగానే చెప్పాలి. ముఖ్యంగా సినీ పరిశ్రమలో ఆర్థిక లావాదేవీలు, అప్పులు, చెక్కుల చెల్లింపుల విషయంలో ఎంత జాగ్రత్తగా ఉండాలనే అంశాన్ని ఈ ఘటన మరోసారి తెరపైకి తీసుకొచ్చింది. వ్యక్తిగతంగా ఎంతటి పలుకుబడి ఉన్నా, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివాదాలు న్యాయస్థానానికి చేరితే చట్టం ముందు సమాధానం చెప్పాల్సిందేనే విషయాన్ని

మిగతా 3లో..





కేసీఆర్ హయాంలోనే పాలమూరు కుట్ర

- సాగర్ నీటి ప్రాజెక్టుకు 2022లోనే ఏపీ జీవో జారీ
- కేసీఆర్ హయాంలోనే ప్రాజెక్టుకు అంకురార్పణ
- జగన్ పాలనలో నిధుల జాప్యంతో పనులకు ఆటంకం
- చంద్రబాబు ప్రభుత్వం ప్రాజెక్టును రీడిజైన్ చేసింది
- రోజుకు 160 మిలియన్ లీటర్ల నీటి తరలింపు లక్ష్యం
- తెలంగాణ అధికారుల నిర్లక్ష్యంపై విమర్శల

02

సిద్దిపేట గడ్డ.. కాంగ్రెస్ అడ్డా!

2029లో సిద్దిపేటలో కాంగ్రెస్ జెండా ఎగురుతుంది



- సిద్దిపేట అభివృద్ధికి రూ.550 కోట్లు కేటాయింపు
- హరీశ్‌రావుపై రేవంత్‌రెడ్డి తీవ్ర విమర్శలు
- కేసీఆర్ కుటుంబ ఆస్తులపై సీఎం ప్రశ్నలు
- కాళేశ్వరం ప్రాజెక్టుపై హరీశ్‌రావును టార్గెట్ చేసిన సీఎం
- కృష్ణా జలాల అంశంలో కేసీఆర్‌పై రేవంత్ విమర్శలు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

బీఆర్ఎస్ కంచుకోటగా పేరున్న ఈ నియోజకవర్గాన్ని కాంగ్రెస్ ఖాతాలో వేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు కోరుకున్న నాయకుడికే టికెట్ ఇస్తానని, గెలిపించే బాధ్యత కార్యకర్తలదేనని స్పష్టం చేశారు. సిద్దిపేటలో కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధిస్తే మంత్రి పదవి ఇస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధి పనుల కోసం సుమారు రూ.550 కోట్లు కేటాయించామని వివరించారు. దీంతో ప్రభుత్వ కార్యక్రమం రాజకీయంగా కూడా ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది. వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుంచే కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావుపై రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. 2004లో వార్డు సభ్యుడిగా కూడా గెలవని హరీశ్ రావు, అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కారణంగానే మంత్రి అయ్యారని వ్యాఖ్యానించారు. అనంతరం సిద్దిపేటలో కాంగ్రెస్‌ను బలహీనపరిచేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. దివంగత బీఆర్ఎస్ నాయకుడు సోలిపేట రామలింగారెడ్డి కుటుంబ

మిగతా 2లో..

సిద్దిపేట గడ్డపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ అభివృద్ధి కార్యక్రమాలతోపాటు రాజకీయంగా సంచలన వ్యాఖ్యలు చేశారు. జిల్లాలో రూ.544.11 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. మరోవైపు 2029 ఎన్నికల్లో సిద్దిపేటలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ప్రకటించారు.



ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

- ఫస్ట్ ఇయర్ పరీక్షలు ఫిబ్రవరి 24 నుంచి ప్రారంభం
- సెకండ్ ఇయర్ పరీక్షలు ఫిబ్రవరి 25 నుంచి ప్రారంభం
- సెకండ్ ఇయర్ ప్రాక్టికల్స్ ఫిబ్రవరి 1 నుంచి 10 వరకు
- ఫస్ట్ ఇయర్ ప్రాక్టికల్స్ ఫిబ్రవరి 11 నుంచి 18 వరకు
- థియరీ పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు

02



కురవి పంచాయతీలో నిధుల లెక్కలు.. అంతా గోల్‌మాల్

- రూ.25 లక్షల ప్రజాధనం ఏమైంది.. లెక్క చెప్పేదెవరు?
- సంత, తైబజార్, పన్నుల వసూళ్లపై గందరగోళం
- ఇద్దరు కార్యదర్శుల హయాంలో ఆర్థిక లావాదేవీలపై అనుమానాలు
- ఆడిట్ అభ్యంతరాలు ఏమయ్యాయి?
- బదిలీలతో బాధ్యతల నుంచి తప్పించుకున్నారా?

07

రెగ్యులర్ సీఎం కాదు.. రెన్యువల్ సీఎం

- మేడిగడ్డ రిపేర్లపై కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ఆరోపణలు
- కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత ఉందన్న కేటీఆర్
- కేసీఆర్ హయాంలో 32 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చే
- ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ విఫలమైందని విమర్శ
- రేవంత్‌రెడ్డిని రెన్యువల్ సీఎం అంటూ కేటీఆర్ ఎద్దేవా
- పెన్షన్ల తొలగింపుపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ నిలదీత

02



కోమటిరెడ్డి అన్నీ చూసుకుంటారు

- హైదరాబాద్‌లో 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ సదస్సు
- గడ్కరీకి 9 రహదారి ప్రాజెక్టుల ప్రతిపాదనలు
- ఆరు వరుసలకు హైదరాబాద్–విజయవాడ హైవే
- హైదరాబాద్–శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ ప్రతిపాదన
- కోమటిరెడ్డిని గడ్కరీ వీరాభిమాని అన్న రేవంత్
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంపై రేవంత్ స్పష్టం

విశాలభారతి, స్టేట్ బ్యూరో: హైదరాబాద్ హైటెక్స్‌లో జరుగుతున్న 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ వార్షిక సదస్సులో ఆసక్తికరమైన సీన్ కనిపించింది. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఒకే వేదికపై సందడి చేశారు. రహదారుల అభివృద్ధిపై సీరియస్ చర్చలు జరుగుతున్న సమయంలో సీఎం రేవంత్ చేసిన సరదా వ్యాఖ్యలు సభలో నవ్వులు పూయించాయి. ముఖ్యంగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి కేంద్ర మంత్రి గడ్కరీతో ఉన్న సాన్నిహిత్యాన్ని ప్రస్తావిస్తూ సీఎం వేసిన పంచ్ హైలైట్‌గా నిలిచింది. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనుల కోసం కలిసి పనిచేయాలనే సందేశం కూడా ఈ వేదిక నుంచి వినిపించింది. తెలంగాణకు కీలకమైన రోడ్డు ప్రాజెక్టులు ఈ సమావేశంలో ప్రధానంగా చర్చకు వచ్చాయి. తెలంగాణ రహదారుల నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి కీలక ప్రతిపాదనలు అందజేశారు. మొత్తం తొమ్మిది


మిగతా 3లో..

హైరైజ్.. ఎంత భద్రం?

- 20-30 అంతస్తులకు గుడ్డిగా ఎన్‌వోసీలు ఇస్తున్న అగ్నిమాపక శాఖ
- అగ్నిప్రమాదం జరిగితే అందుబాటులో లేని యంత్రాలు
- పసిఫికా హిల్‌క్రెస్ట్ అగ్ని ప్రమాదంతో బయటపడ్డ డొల్లతనం

02

రాజగోపాల్‌రెడ్డిపై చర్యలు తప్పవా?



- రాజగోపాల్‌రెడ్డికి మహేశ్ గౌడ్ వార్నింగ్
- రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలపై హైకమాండ్ ఫోకస్
- కేటీఆర్‌కు మహేశ్ గౌడ్ స్ట్రాంగ్ కౌంటర్
- కేసీఆర్ 36 శాతం.. రేవంత్ 70 శాతం
- రాజగోపాల్‌రెడ్డి ఎపిసోడ్‌పై హైకమాండ్ నజర్

విశాలభారతి, స్టేట్ బ్యూరో: తెలంగాణ కాంగ్రెస్‌లో ఎమ్మెల్యేల వ్యాఖ్యల వ్యవహారం మరోసారి పొలిటికల్ హీట్ పెంచింది. కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, అనిరుధ్ చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ కీలకంగా స్పందించారు. పార్టీ అధిష్ఠానం

మిగతా 3లో..

హంసవాహిని విద్యార్థుల క్షేత్రస్థాయి సందర్శన

విశాలభారతి, బాసర :

నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలోని స్థానిక హంస వాహిని ప్రైవేటు కాన్సెప్ట్ స్కూల్ లో సంతలో భాగంగా విద్యార్థులు క్షేత్ర పర్యటన చేపట్టారు. అనంతరం మండల కేంద్రంలో జరిగే సంత దాదాపు పది గ్రామాల నుండి సంతకు కొనుగోలుదారులు రావడంతో వ్యాపారుల వద్ద కూరగాయలు టమాటాలు పండ్లు లాంటి వాటిని ఎలా పండిస్తారు అని నేరుగా వ్యాపారస్తులకు అడిగి తెలుసుకున్నారు. మీరు పండిస్తున్న పంటను ఎలాంటి మందులు వాడకుండా పండిస్తున్నారు లేదా మందులు వాడుతున్నారా అని వ్యాపారస్తులకు ప్రశ్నలు వేశారు. కొందరు విద్యార్థులు కూరగాయలు అమ్మే వారి కు ఔషధం లేని కూరగాయలు పండించి ప్రజల యొక్క ఆరోగ్యం కోసం మంచి పంటలను పండించి అమ్మాలని అదే విధంగా పలు రకాల పండ్లు పండిస్తున్నారని వ్యాపారస్తులకు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఓంకార దేశాయ్ తో పాటు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయుడు విద్యార్థినిలు సిబ్బంది పాల్గొన్నారు.



కేసీఆర్ హయాంలోనే పల్నాడు కుట్ర

విశాలభారతి, స్టేట్ బ్యూరో:



నాగార్జునసాగర్ నీటిని ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లాకు తరలించే ప్రాజెక్టు ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో కొత్త వివాదానికి కేంద్రంగా మారింది. ఈ ప్రాజెక్టు చంద్రబాబు ప్రభుత్వం హయాంలోనే మొదలైందనే చర్చ జరుగుతున్నప్పటికీ దీని అసలు మూలాలు 2022లోనే ఉన్నాయి. అప్పటి ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రభుత్వంలో ఫిబ్రవరి 16న జీవో నంబర్ 56 విడుదలైంది. పల్నాడు డ్రింకింగ్ వాటర్ సప్లై పేరుతో 11 మండలాల్లోని 363 గ్రామాలకు తాగునీరు అందించాలన్నది లక్ష్యం. అప్పట్లో తెలంగాణ ముఖ్యమంత్రిగా, నీటిపారుదల శాఖ మంత్రిగా కేసీఆర్ కొనసాగుతున్నారు. ప్రాజెక్టు ప్రకటన తర్వాత 2023 డిసెంబర్ వరకు దాదాపు 20 నెలలపాటు తెలంగాణ నుంచి అధికారిక అభ్యంతరాలు వ్యక్తం కాలేదనే అంశం రాజకీయంగా చర్చనీయాంశమైంది. పల్నాడు డ్రింకింగ్ వాటర్ సప్లై ప్రాజెక్టును తొలుత రూ.1,200 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ ద్వారా రూ.500 కోట్లు, ఏపీ ప్రభుత్వం మరో రూ.500 కోట్లు భరించేలా నిర్ణయించారు. మిగిలిన రూ.200 కోట్లను 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి సమకూర్చాలని అప్పటి ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది జీవోలో పేర్కొన్నారు. అయితే జగన్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వాటా నిధుల విడుదల ఆలస్యమైంది. హైడ్రాలిక్ మోడల్, ఇన్‌టేక్ వెల్ డిజైన్, భూముల వినియోగ అనుమతులు పూర్తికాకుండానే టెండర్ల ప్రక్రియ ప్రారంభమైంది. కాంట్రాక్టు ఒప్పందాలు కుదిరినా నిర్మాణ పనులు ఆశించిన స్థాయిలో ముందుకు సాగలేదు. దీంతో ప్రాజెక్టు అమలు తదుపరి ప్రభుత్వానికి కీలక అంశంగా మారింది. నిధులు, సాంకేతిక అనుమతుల సమస్యలు ఆలస్యానికి ప్రధాన కారణాలయ్యాయి. చంద్రబాబు నాయుడు ఏపీ ముఖ్యమంత్రి అయిన తర్వాత పల్నాడు ప్రాజెక్టు అమలులో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. 2024 డిసెంబర్ 19, 20 తేదీల్లో జరిగిన కేబినెట్ సమావేశాల్లో ప్రారంభంకాని జల్ జీవన్ మిషన్ పనులపై సమీక్ష నిర్వహించారు. కొన్ని ప్రాజెక్టులను రద్దు చేయాలని, మరికొన్నింటిని రీడిజైన్ చేయాలని నిర్ణయించారు. డిసెంబర్ 21న పంచాయతీరాజ్ శాఖ జీవో నంబర్ 73 విడుదల చేసింది. పల్నాడు డ్రింకింగ్ వాటర్ సప్లై ప్రాజెక్టును అమరజీవి జలధార పేరుతో పునర్వ్యవస్థీకరించారు. జనవరి మూడో వారంలో టెండర్ల ప్రక్రియ పూర్తయినట్లు వివరాలు వెల్లడయ్యాయి. నిర్మాణ పనుల అంచనా రూ.923.64 కోట్లు కాగా జీఎస్టీ తదితర ఖర్చులతో మరో రూ.276.36 కోట్లు కలిపారు. ప్రస్తుతం దాదాపు 20 శాతం పనులు పూర్తయినట్లు ఏపీ అధికారుల అంచనా. అమరజీవి జలధార ప్రాజెక్టు ద్వారా పల్నాడు జిల్లాలోని మాచర్ల, వెల్దుర్తి, దుర్గి, కారంపూడి, గురజాల, మాచవరం, పిడుగురాళ్ల, దాచేపల్లి, వినుకొండ, నూజెండ్ల, బొల్లాపల్లి మండలాలకు తాగునీరు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మొత్తం 363 ఆవాసాలకు రోజుకు సుమారు 160 మిలియన్ లీటర్ల నీటిని సరఫరా చేసేలా ప్రణాళిక రూపొందించారు. ఏడాదికి 1.865 టీఎంసీల నీటి వినియోగాన్ని అంచనా వేశారు. నాగార్జునసాగర్‌లో నీటిమట్టం 510 అడుగుల వద్ద ఉన్నప్పటికీ నీటిని తీసుకునేలా ఇన్‌టేక్ వెల్ నిర్మిస్తున్నారు. ఇందులో 140 అడుగుల లోతైన నిర్మాణం, సంప్‌లు, నాలుగు దశల ఫిల్టరేషన్ వ్యవస్థ, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఉంటాయి. ఓవర్‌హెడ్ ట్యాంకులు, పంప్‌హౌస్‌లు, మూడు రకాల పైప్‌లైన్లతో గ్రామాలకు నీటిని చేరవేయనున్నారు. అయితే తాగునీటి వినియోగం భవిష్యత్తులో ఇతర అవసరాలకు విస్తరించే అవకాశంపై తెలంగాణలో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. నాగార్జునసాగర్ నీటి వినియోగంపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య కొనసాగుతున్న విభేదాలకు అమరజీవి జలధార మరో అంశంగా మారింది. ఇది సాగునీటి ప్రాజెక్టు కాదని, తాగునీటి అవసరాల కోసం చేపడుతున్నందున ప్రత్యేక అంతరాష్ట్ర అనుమతులు అవసరం లేదని ఏపీ అధికారులు వాదిస్తున్నారు. మరోవైపు శ్రీశైలం, సాగర్ జలాశయాల నుంచి ఏపీ తన వాటాకు మించి నీటిని వినియోగిస్తోందని తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీల కేటాయింపును అంగీకరించడంపై కేసీఆర్‌ను కాంగ్రెస్ గతంలో విమర్శించింది. ప్రస్తుతం పనులు కొనసాగుతున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అప్రమత్తంగా లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శిస్తున్నారు. అయితే కేసీఆర్ హయాంలోనే ప్రాజెక్టుకు జీవో విడుదలైందనే అంశం కాంగ్రెస్‌కు రాజకీయంగా మరో వాదనగా మారింది.

హైరైజ్.. ఎంత భద్రం?

విశాలభారతి, సిటీబ్యూరో

విద్యుదాఘాతంతో బహుళ అంతస్తుల భవనంలో అగ్నిప్రమాదం జరిగింది. నార్సింగి మున్సిపాలిటీ పరిధి పసిఫికా హిల్‌క్రెస్ట్ అపార్ట్‌మెంట్‌లోని 12వ అంతస్తులోని ఓ ఫ్లాట్‌లో బాత్రూంల్లోంచి మంటలు రావడాన్ని ఫ్లాట్ వాసులు గమనించారు. వెంటనే మంటలు అదుపు చేసి పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలికి చేరుకున్నవారు మంటలు వ్యాప్తి చెందకుండా అదుపు చేశారు. ఈ ఘటనలో వెలివేషన్ దెబ్బతినగా ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, నవంబర్ 19 (నమస్తే తెలంగాణ): రెండు రోజులుగా హైదరాబాద్ మహా నగర పరిధిలోని అనేక నిర్మాణ కంపెనీలు నిబంధనల్ని ఉల్లంఘిస్తున్నాయంటూ తెలంగాణ రెరా (రియల్ ఎస్టేట్ రెగ్యులేషన్, డెవలప్‌మెంట్ అథారిటీ) కొరడా ఝుళిపిస్తున్నది. దాదాపు 13 కంపెనీలకు నోటీసులు జారీ చేసి జరిమానాలు విధించింది. మరి.. ఇదే దూకుడు అన్ని నిర్మాణ కంపెనీలపైనా ఉండాలికదా! కానీ ఖాజాగూడలోని సాస్ ఇన్‌ఫ్రా చేపట్టిన సాస్ ఐటవర్‌పై మాత్రం రెరా అధికారులు వల్లమాలిన అభిమానాన్ని చాటుకుంటున్నారు. సర్కారు పెద్దల తెర వెనుక ఆదేశాలతో ఆ కంపెనీ అక్రమాలకు దన్నుగా నిలుస్తూ పునీతం అవుతున్నారు. అవును ఇది నిజం.. సాస్ ఐటవర్ ప్రాజెక్టుపై తాజాగా రెరా అధికారులు జారీ చేసిన బహిరంగ నోటీసును చూస్తే ఇవన్నీ అక్షర సత్యాలు అనే నిర్ధారణ వస్తుంది. పురపాలక శాఖ, రెరా నిబంధనల్ని తుంగలో తొక్కి సాస్ ఇన్‌ఫ్రా ఆడిందే ఆటగా.. పాడిందే పాటగా వ్యవహరిస్తున్న క్రమంలో రెరా అధికారులు మరో సరికొత్త నాటకానికి తెర లేపారనే విమర్శలు వినిపిస్తున్నాయి. వాస్తవానికి ఏబీసీ బ్లాకులతో ఒకే ప్రాజెక్టుగా మొదలైన సాస్ ఐటవర్‌లో బీ బ్లాకును ప్రత్యేక ప్రాజెక్టుగా చిత్రీకరించేందుకు కుట్ర మొదలైంది. ఈ మేరకు సదరు కంపెనీ దరఖాస్తు చేసుకుందే తడవుగా రెరా అధికారులు గురువారం బహిరంగ నోటీసు జారీ చేశారు. కొనుగోలుదారులకు దీనిపై అభ్యంతరాలుంటే వ్యక్తం చేయాలంటూ అందులో సూచించారు. కానీ కొనుగోలుదారుల అభ్యంతరాలను స్వీకరించే ముందు అసలు సాస్ ఐటవర్ ప్రస్థానాన్ని సమగ్రంగా పరిశీలించాల్సిన రెరా అధికారులు వాటిని గాలికొదిలి దాదాపు 1400 మంది కొనుగోలుదారులకు (ఇన్వెస్టర్లు) తీవ్ర నష్టాన్ని కలిగించే కుట్రను అమలు చేసేందుకు సిద్ధం కావడంపై తీవ్రస్థాయిలో ఆరోపణలు వినిపిస్తున్నాయి. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడ గ్రామ పరిధిలోని సర్వేనంబరు 19లో బెంగళూరుకు చెందిన సాస్ ఇన్‌ఫ్రా నిర్మాణ కంపెనీ సాస్ ఐటవర్ ప్రాజెక్టును చేపట్టిన విషయం తెలిసిందే. సర్కారు పెద్దలతో కలిసి సుమారు రూ.680 కోట్ల విలువైన 3.17 ఎకరాల ప్రభుత్వ భూమిని కైంకర్యం చేయడం ఇటీవల వెలుగులోకి రావడంతో సాస్ ఇన్‌ఫ్రా పేరు మరింత ప్రాచుర్యంలోకి వచ్చింది. ఈ నేపథ్యంలో తాజాగా ఆ నిర్మాణ కంపెనీ అన్నిరకాల నిబంధనలను పరిహసిస్తూ రెరాతో కలిసి కొత్త నాటకానికి శ్రీకారం చుట్టింది. వాస్తవానికి 2019లో సాస్ ఐటవర్‌కు జీహెచ్ఎంసీ జీ+36 అంతస్తులతో అనుమతి ఇచ్చింది. సాస్ ఇన్‌ఫ్రా ఇందులోనే టవర్‌ఏను వాణిజ్య భవనంగా, టవర్‌బీ కింద హిల్టన్ హోటల్‌గా, టవర్‌సీను మరో వాణిజ్య భవనంగా నిర్మించేలా ప్లాన్, అనుమతులు తీసుకుంది. ముందస్తు ఒప్పందం ప్రకారం 2021లోనే ప్రాజెక్టు పూర్తయి కొనుగోలుదారులకు అప్పగించాల్సి ఉండగా.. నేటికి ఒక్క చదరపు అడుగు కూడా ఎవరికీ అప్పగించలేదు. కొరడా ఝుళిపించాల్సిన రెరా గతంలోనే రెండు కేసులు నమోదైనప్పటికి వాటి జోలికి పోకుండా గడువును పొడగిస్తూ సాస్ సేవలో తరించిపోతుంది. ఈ క్రమంలో 2026లో సాస్ ఇన్‌ఫ్రా నిబంధనల్నితుంగలో తొక్కి, మున్సిపల్ అధికారుల అండతో సవరణ నిర్మాణ అనుమతులు తీసుకోవడంపై గతంలోనే 'నమస్తే తెలంగాణ' పలు కథనాలు ప్రచురించింది.

రెగ్యులర్ సీఎం కాదు..

రెన్యువల్ సీఎం



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. గురువారం భూపాలపల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు ఆయన సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శల వర్షం కురిపించారు. కాంగ్రెస్ పాలన గురించి బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గతంలో చెప్పిన మాటలే ఇప్పుడు నిజమవుతున్నాయని పేర్కొన్నారు. ఓట్ల కోసం తాము ఎప్పుడూ అబద్ధపు హామీలు ఇవ్వలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును సొంత పార్టీ ఎమ్మెల్యేలే విమర్శిస్తున్నారని చెప్పారు. అవినీతి జరుగుతోందంటూ కాంగ్రెస్ నేతలే మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. ప్రజల్లో ప్రభుత్వంపై అసంతృప్తి పెరుగుతోందని, రాబోయే రాజకీయ పరిణామాల్లో ఇది కీలకంగా మారుతుందని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. తెలంగాణలో విద్య, వైద్య రంగాల అభివృద్ధిని ప్రస్తావిస్తూ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. రాష్ట్రం ఏర్పడిన ప్పుడు కేవలం ఐదు మెడికల్ కాలేజీలు మాత్రమే ఉండేవని గుర్తుచేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 32 మెడికల్ కాలేజీల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ వైద్య విద్యను జిల్లాల స్థాయికి విస్తరించామని చెప్పారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతోపాటు విద్యార్థులకు అవకాశాలు పెంచడమే లక్ష్యంగా పనిచేశామని వివరించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం గత పాలనను విమర్శించడానికే ప్రాధాన్యం ఇస్తోందని మండిపడ్డారు. అభివృద్ధి విషయంలో బీఆర్ఎస్ చేసిన పనులను ప్రజలు గుర్తుంచుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో మళ్లీ తమ పార్టీకి మద్దతు పెరుగుతోందని, కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపై ప్రజలు ప్రశ్నిస్తున్నారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల అంశాన్ని కేటీఆర్ మరోసారి తెరపైకి తీసుకొచ్చారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కపై వ్యంగ్యాస్త్రాలు సంధిస్తూ నటనలో కమలహాసన్‌ను మించిపోయారంటూ ఎద్దేవా చేశారు. ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని హనుమాన్ ఆలయంలో అఫిడవిట్‌తో ప్రమాణం చేసిన విషయాన్ని గుర్తుచేశారు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీ కార్డును క్రెడిట్ కార్డులా జాగ్రత్తగా దాచుకోవాలని ప్రజలకు చెప్పారని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే హామీలు నెరవేరుస్తామని ప్రకటించినా మూడేళ్లు గడిచినా పూర్తి స్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రెగ్యులర్ సీఎం కాదని, రెన్యువల్ సీఎం అంటూ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, బీజేపీ రెండూ ఢిల్లీ రాజకీయ నాయకత్వం ఆధారంగా పనిచేస్తున్నాయని ఆరోపించారు. తెలంగాణ ప్రయోజనాల కోసం స్వతంత్రంగా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. మేడిగడ్డ బ్యారేజీ వ్యవహారంపై కూడా కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మేడిగడ్డను కాంగ్రెస్ నాయకులే బాంబులతో పేల్చేశారని ఆరోపించారు. ఈ అంశంపై ఇంజినీర్లు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. బ్యారేజీలో దెబ్బతిన్న రెండు పిల్లర్లకు మూడేళ్లుగా మరమ్మతులు చేయలేకపోతున్నారని విమర్శించారు. వరదల సమయంలో మేడిగడ్డ పూర్తిగా దెబ్బతినేలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కేవలం రూ.400 కోట్లతో పూర్తయ్యే మరమ్మతులకు రూ.4 వేల కోట్లు ఖర్చు చేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. ప్రాజెక్టుల నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వ్యాఖ్యానించారు. తెలంగాణ సాగునీటి అవసరాలకు కీలకమైన మేడిగడ్డను రాజకీయ వివాదాలకు కేంద్రంగా మార్చారని విమర్శించారు. ప్రాజెక్టు భద్రతకు అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. సాగునీటి వ్యవస్థను కాపాడటంలో ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పెన్షన్ల వ్యవహారాన్ని ప్రస్తావిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ మరోసారి విమర్శలు గుప్పించారు. మూడేళ్ల పాలనలో ఏకంగా 4.70 లక్షల పెన్షన్లను తొలగించారని ఆరోపించారు. ఇప్పుడు కొత్తగా 4.65 లక్షల పెన్షన్లు అందిస్తున్నామంటూ ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. గతంలో తొలగించిన లబ్ధిదారుల సంఖ్య కంటే కొత్తగా చేర్చిన వారి సంఖ్య తక్కువగా ఉందని పేర్కొన్నారు. కొత్త పెన్షన్ల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ ప్రచారానికి ప్రాధాన్యం ఇస్తోందని మండిపడ్డారు. సంక్షేమ పథకాలు ప్రజల అవసరాలను తీర్చడానికి ఉపయోగపడాలని, రాజకీయ లాభాల కోసం కాకూడదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో ఆగ్రహం పెరుగుతోందని చెప్పారు. భూపాలపల్లి నుంచి నాయకులు బీఆర్ఎస్‌లో చేరడం కూడా ప్రజల ఆలోచనల్లో వస్తున్న మార్పుకు సంకేతమని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించిన ఎస్సై సాయి కృష్ణ

విశాలభారతి, నసురుల్లాబాద్: నస్రుల్లాబాద్ మండలం బొమ్మందేవ్ పల్లి గ్రామంలో ఎస్సై సాయి కృష్ణ సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై సాయి కృష్ణ మాట్లాడుతూ.. సైబర్ నేరాలు ట్రాఫిక్ నిబంధనపై పోలీసుల సూచనలు ప్రజా భద్రత కమ్యూనిటీ పట్ల గ్రామ ప్రజలకు అవగాహన సదస్సులో ప్రధానంగా సైబర్ నేరాల నివారణ నిర్మూలన, ట్రాఫిక్ నిబంధన ప్రాముఖ్యతపై గ్రామస్తులకు వివరించారు. ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని బ్యాంకు వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని ఏదైనా సైబర్ మోసం జరిగితే వెంటనే 1930 హెల్ప్ లైన్ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. మత్తు పదార్థాలకు బానిస కాకుండా బంగారు భవిష్యత్తును నిర్ణయించుకోవాలని ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని కోరారు. అలాగే రోడ్డు ప్రమాదాలు నివారణకు ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని. ఓటిపి. ఏటీఎం పిన్. యూపీఐ పిన్. సి వి వి నెంబర్. బ్యాంక్ ఖాతా వివరాలు. పాస్వర్డ్ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు.

సిద్దిపేట గడ్డ.. కాంగ్రెస్ అడ్డా!

మొదటిపేజీ తరువాయి

పరిస్థితిని ప్రస్తావిస్తూ హరీశ్ రావు ఆస్తులపై ప్రశ్నలు లేవనెత్తారు. రంగనాయకసాగర్ సమీపంలో హరీశ్ రావుకు, జన్వాడలో కేటీఆర్‌కు, కొండపోచమ్మ దగ్గర కేసీఆర్‌కు ఫామ్‌హౌస్‌లు ఎలా వచ్చాయని నిలదీశారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన శ్రీకాంత్‌చారి తల్లికి పదేళ్లపాటు పదవి ఇవ్వకుండా కేసీఆర్ తన కుటుంబ సభ్యులకు ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించారు. ఉద్యమకారుల కుటుంబాల త్యాగాలను ప్రజలు గుర్తుంచుకోవాలని కోరారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితి, సాగునీటి ప్రాజెక్టుల విషయంలోనూ రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకున్నారు. పదేళ్ల పాలనలో రూ.20 లక్షల కోట్ల పన్నుల ఆదాయం వచ్చినా అభివృద్ధి పేరుతో మరో రూ.8 లక్షల కోట్ల అప్పులు చేశారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలున్నాయని, హరీశ్ రావు కీలకంగా వ్యవహరించిన ప్రాజెక్టు మూడేళ్లకే దెబ్బతిందని విమర్శించారు. అందుకే 2018 ఎన్నికల తర్వాత హరీశ్‌కు వెంటనే మంత్రి పదవి ఇవ్వలేదని వ్యాఖ్యానించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలు సరిపోతాయని కేసీఆర్, హరీశ్ అంగీకరించారని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు రాయలసీమ ప్రాజెక్టు విషయంలో సహకరించారని విమర్శించారు. మాజీ మంత్రి రోజా ఇంట్లో రొయ్యల పులుసు తిన్న విషయాన్ని ప్రస్తావించారు. టీడీపీతో తనకు సంబంధం లేదని స్పష్టం చేశారు.



అభివృద్ధి పనుల్లో విద్యారంగానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇచ్చింది. రూ.451.13 కోట్ల కొత్త పనుల్లో సిద్దిపేట, దుబ్బాక నియోజకవర్గాల్లో ఒక్కొక్కటి రూ.200 కోట్లతో రెండు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మించనున్నారు. ఏడు ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు తరగతి గదులకు రూ.15.44 కోట్లు కేటాయించారు. ఆరు తహసీల్దార్ కార్యాలయాలకు రూ.13.50 కోట్లు మంజూరు చేశారు. దౌల్తాబాద్‌లో రూ.7.80 కోట్లు, చిన్నకోడూరులో రూ.7.50 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేయనున్నారు. జనగామ నియోజకవర్గంలో మూడు విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణానికి రూ.6.89 కోట్లు కేటాయించారు. మరోవైపు రూ.92.98 కోట్లతో పూర్తయిన అభివృద్ధి పనులను సీఎం ప్రారంభించారు. వీటిలో రూ.54.67 కోట్లతో నిర్మించిన 14 విద్యుత్ సబ్‌స్టేషన్లు ఉన్నాయి. విద్యుత్ సరఫరా మెరుగుదలతోపాటు ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయడం ఈ పనుల లక్ష్యం. కొమురవెల్లి మల్లన్న ఆలయంలో రూ.14.35 కోట్లతో నిర్మించిన సత్రం, రూ.12 కోట్ల క్యూ కాంప్లెక్స్‌ను రేవంత్ రెడ్డి ప్రారంభించారు. మహిళా సంఘాల కోసం రూ.6.50 కోట్లతో నిర్మించిన 53 గ్రామ సంఘాల భవనాలు, రాయపోల్‌లో రూ.3.87 కోట్ల కేజీబీవీ భవనం, గజ్వేల్‌లో రూ.1.59 కోట్ల విద్యుత్ డివిజన్ కార్యాలయం ప్రారంభోత్సవాల్లో ఉన్నాయి. కార్యక్రమంలో రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, గనులు, కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి గడ్డం వివేక్ వెంకటస్వామి, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు గడ్డం వినోద్ వెంకటస్వామి, మేడిపెల్లి సత్యం, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, కలెక్టర్ కె. హైమావతి, పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పెరుమాల్, కాంగ్రెస్ నేత పూజల హరికృష్ణ హాజరయ్యారు. కోటి కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా అందించే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని కూడా సీఎం ప్రస్తావించారు.

ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

విశాలభారతి, స్టేట్ బ్యూరో:



తెలంగాణ ఇంటర్ విద్యార్థులకు పరీక్షల షెడ్యూల్ వచ్చేసింది. ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల వార్షిక పరీక్షల తేదీలను తెలంగాణ ఇంటర్ బోర్డు ప్రకటించింది. ఫస్ట్ ఇయర్ పరీక్షలు ఫిబ్రవరి 24న ప్రారంభమై మార్చి 19 వరకు కొనసాగనున్నాయి. సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఫిబ్రవరి 25 నుంచి మార్చి 20 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటలకు పరీక్ష ప్రారంభమై మధ్యాహ్నం 12 గంటలకు ముగుస్తుంది. దీంతో విద్యార్థులు తమ ప్రిపరేషన్‌ను వేగవంతం చేసుకోవాల్సిన సమయం వచ్చేసింది. ముఖ్యంగా ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపుల విద్యార్థులు సబ్జెక్టుల మధ్య ఉన్న గ్యాప్‌ను ఉపయోగించుకునేలా స్టడీ ప్లాన్ సిద్ధం చేసుకోవచ్చు. పరీక్షల తేదీలకు అనుగుణంగా రివిజన్ పూర్తి చేయడంపై దృష్టిపెడితే చివరి నిమిషంలో ఒత్తిడిని తగ్గించుకోవచ్చు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు ఫిబ్రవరి 24న సెకండ్ లాంగ్వేజ్ పేపర్‌తో పరీక్షలు ప్రారంభమవుతాయి. ఫిబ్రవరి 26న ఇంగ్లీష్ పరీక్ష ఉంటుంది. మార్చి 2న మ్యాథ్స్ 1ఏ, బోటనీ, పొలిటికల్ సైన్స్, అకౌంటెన్సీ పరీక్షలు నిర్వహిస్తారు. మార్చి 5న మ్యాథ్స్ 1బీ, జువాలజీ, హిస్టరీ, కామర్స్ ఉంటాయి. మార్చి 9న ఫిజిక్స్, ఎకనామిక్స్ పరీక్షలు జరుగుతాయి. మార్చి 15న కెమిస్ట్రీ, కామర్స్ అండ్ అకౌంటెన్సీ పేపర్ 1 నిర్వహించనున్నారు. మార్చి 17న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, మ్యాథ్స్ 1 పరీక్షలు ఉంటాయి. చివరగా మార్చి 19న మోడ్రన్ లాంగ్వేజ్, జాగ్రఫీ, బ్రిడ్జ్ కోర్స్ మ్యాథ్స్ 1 పరీక్షలతో షెడ్యూల్ ముగుస్తుంది. సైన్స్ విద్యార్థులకు ప్రధాన సబ్జెక్టుల మధ్య కొంత విరామం ఉండటంతో కష్టమైన చాప్టర్లపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టేందుకు అవకాశం ఉంటుంది.

సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఫిబ్రవరి 25న సెకండ్ లాంగ్వేజ్ పేపర్2తో పరీక్షల సందడి మొదలవుతుంది. ఫిబ్రవరి 27న ఇంగ్లీష్ పేపర్2 నిర్వహించనున్నారు. మార్చి 3న మ్యాథ్స్ 2ఏ, బోటనీ, పొలిటికల్ సైన్స్ పరీక్షలు ఉంటాయి. మార్చి 8న మ్యాథ్స్ 2బీ, జువాలజీ, హిస్టరీ పరీక్షలు జరుగుతాయి. మార్చి 12న ఫిజిక్స్, ఎకనామిక్స్ నిర్వహిస్తారు. మార్చి 16న కెమిస్ట్రీ, కామర్స్ అండ్ అకౌంటెన్సీ పేపర్2 పరీక్షలు ఉంటాయి. మార్చి 18న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్2 నిర్వహించనున్నారు. మార్చి 20న మోడ్రన్ లాంగ్వేజ్, జాగ్రఫీ, బ్రిడ్జ్ కోర్స్ మ్యాథ్స్ 2తో వార్షిక పరీక్షలు పూర్తవుతాయి.

కోమటిరెడ్డి అన్నీ చూసుకుంటారు

మొదటిపేజీ తరువాయి

ప్రధాన ప్రాజెక్టులతో కూడిన జాబితాను సమర్పించారు. ఇందులో హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టు ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది. నగరం చుట్టూ రవాణా వ్యవస్థను మెరుగుపరచడంతోపాటు శివారు ప్రాంతాల అభివృద్ధికి ఈ రహదారి ఉపయోగపడనుంది. మరోవైపు హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లే జాతీయ రహదారిని ఆరు వరుసలుగా విస్తరించాలని కోరారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ప్రయాణించే వాహనాల రద్దీని తగ్గించేందుకు ఈ విస్తరణ కీలకంగా మారనుంది. పరిశ్రమలు, వ్యాపారాలు, సరకు రవాణాకు మెరుగైన కనెక్టివిటీ అందించడం ఈ ప్రతిపాదనల ప్రధాన లక్ష్యం. హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్లే మార్గంలో 61 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ ప్రతిపాదన కూడా కేంద్రం ముందుకు వెళ్లింది. ఈ ప్రాజెక్టు అమలైతే శ్రీశైలం వెళ్లే భక్తులు, పర్యాటకులకు ప్రయాణం మరింత సులభమయ్యే అవకాశం ఉంది. ముఖ్యంగా అటవీ ప్రాంతాల గుండా సాగే మార్గంలో ప్రయాణ సమయాన్ని తగ్గించేందుకు ఈ కారిడార్ ఉపయోగపడవచ్చు. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు, విజయవాడ హైవే విస్తరణతోపాటు ఇతర ప్రధాన రహదారి పనులకు కేంద్ర సహకారం అవసరమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వివరించారు. రాష్ట్రంలో పెరుగుతున్న వాహనాల సంఖ్య, పట్టణాల విస్తరణ, పారిశ్రామిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాజెక్టులను ప్రతిపాదించారు. కేంద్రం నుంచి ఆమోదాలు, నిధులు లభిస్తే తెలంగాణ రోడ్డు కనెక్టివిటీ మరింత మెరుగుపడే అవకాశముంది. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమర్పించిన ప్రాజెక్టుల జాబితాను ప్రస్తావిస్తూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ అవసరాలకు సంబంధించిన పెద్ద జాబితానే కోమటిరెడ్డి కేంద్ర మంత్రికి అందించారని చెప్పారు. ఆ అంశాలను తాను మరోసారి వివరించాల్సిన అవసరం లేదంటూ సరదాగా వ్యాఖ్యానించారు. కోమటిరెడ్డి గడ్కరీకి శ్రేయోభిలాషి, అనుచరుడు, వీరాభిమాని అంటూ సీఎం చెప్పడంతో సభలో ఒక్కసారిగా నవ్వులు వినిపించాయి. ప్రాజెక్టుల ఆమోదం విషయంలో కోమటిరెడ్డే అన్నీ చూసుకుంటారని, తాను అందోళన చెందాల్సిన అవసరం లేదని చమత్కరించారు. ఈ వ్యాఖ్యలకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కూడా నవ్వుతూ స్పందించారు. దీంతో అధికారిక కార్యక్రమంలో కాసేపు ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంది. ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ సదస్సు వేదికగా తెలంగాణ రహదారుల అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సందేశం ఇచ్చారు. ప్రాంతీయ ప్రగతికి మెరుగైన రోడ్డు కనెక్టివిటీ అత్యంత అవసరమని స్పష్టం చేశారు. రాజకీయ విభేదాలను పక్కనపెట్టి ప్రజలకు ఉపయోగపడే మౌలిక సదుపాయాల కల్పనలో కేంద్రం, రాష్ట్రం కలిసి పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా జాతీయ రహదారుల విస్తరణ, కొత్త కారిడార్ల నిర్మాణం, నగరాల మధ్య రవాణా సౌకర్యాల మెరుగుదల ఆర్థికాభివృద్ధికి తోడ్పడతాయని పేర్కొన్నారు. నాలుగు రోజులపాటు నిర్వహించే 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ వార్షిక సదస్సు నవంబర్ 22 వరకు కొనసాగనుంది. దేశవ్యాప్తంగా రహదారుల నిర్మాణంలో ఆధునిక సాంకేతికత, భద్రతా ప్రమాణాలు, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చలు జరగనున్నాయి.

రాజగోపాల్‌రెడ్డిపై చర్యలు తప్పవా?

మొదటిపేజీ తరువాయి

ఈ పరిణామాలను గమనిస్తోందని, క్రమశిక్షణ విషయంలో ఎవరికీ ప్రత్యేక మినహాయింపులు ఉండవని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రజాస్వామ్య పద్ధతుల్లో పనిచేసే పార్టీ అని, ప్రతి అంశంపై సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. గతంలో కొండా సురేఖ విషయంలో చర్యలకు ముందు పలుమార్లు అవకాశం ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. కొత్త పార్టీ ఇన్‌ఛార్జి సందీప్ బాధ్యతలు చేపట్టిన తర్వాత అంతర్గత వ్యవహారాలపై నిర్ణయాలు ఉంటాయని తెలిపారు. దీంతో రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ హైకమాండ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే అంశం పార్టీలో ఆసక్తికరంగా మారింది. నాగార్జునసాగర్ జలవివాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేస్తున్న విమర్శలకు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ గట్టిగా కౌంటర్ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రోజున సాగర్ డ్యామ్‌పై పోలీసు బలగాలను ఎందుకు మోహరించారో చెప్పాలని ప్రశ్నించారు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం చేసింది గత బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆరోపించారు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ 36 శాతం నీటి వాటాకు అంగీకరించారని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం 70 శాతం వాటా కోసం పోరాడుతోందని పేర్కొన్నారు. తెలంగాణ హక్కుల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. నాగార్జునసాగర్ నుంచి నీటి తరలింపును అడ్డుకున్నది తమ ప్రభుత్వమేనని చెప్పారు. ప్రాజెక్టులను



కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు అప్పగించేందుకు గత ప్రభుత్వమే సుముఖత వ్యక్తం చేసిందని విమర్శించారు. బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని ప్రస్తావిస్తూ తెలంగాణ ప్రయోజనాల కోసం అన్ని మార్గాల్లో పోరాడతామని మహేశ్ గౌడ్ ప్రకటించారు. ఈ ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాశామని, తెలంగాణ అభ్యంతరాల నేపథ్యంలో పర్యావరణ అనుమతుల ప్రక్రియ నిలిచిపోయిందని తెలిపారు. అవసరమైతే సుప్రీంకోర్టును ఆశ్రయించేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. నాగార్జునసాగర్ డ్యామ్ వద్ద కేంద్ర బలగాలు ఉన్నాయని, కేఆర్ఎంబీ నియంత్రణలో కీలక వ్యవహారాలు కొనసాగుతున్నాయని గుర్తుచేశారు. అయినప్పటికీ బీజేపీని ప్రశ్నించకుండా కాంగ్రెస్ ప్రభుత్వాన్నే బీఆర్ఎస్ లక్ష్యంగా చేసుకుంటోందని విమర్శించారు. ఈ వ్యవహారంలో బీఆర్ఎస్, బీజేపీ మధ్య రాజకీయ అవగాహన ఉందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ నీటి హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నారని చెప్పారు. నీటి పంపకాలపై రాష్ట్ర వాదనను కేంద్రం ముందు బలంగా వినిపిస్తామని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ సాగునీటి విధానాలపై కూడా మహేశ్ గౌడ్ విమర్శలు చేశారు. పదేళ్ల పాలనలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులను నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా సాధించడంలో విఫలమయ్యారని పేర్కొన్నారు. సాగునీటి ప్రాజెక్టుల పేరుతో దాదాపు రూ.1.84 లక్షల కోట్ల ప్రజాధనాన్ని వృథా చేశారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు ఉన్నాయని, వాటి వల్ల రాష్ట్రానికి భారీ ఆర్థిక భారం ఏర్పడిందని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ నిర్ణయాలతో తెలంగాణ అప్పుల భారం పెరిగిందని చెప్పారు. అభివృద్ధి పేరుతో భారీగా నిధులు ఖర్చు చేసినా ఆశించిన ప్రయోజనాలు ప్రజలకు చేరలేదని విమర్శించారు. ప్రాజెక్టుల నిర్మాణంతోపాటు వాటి నిర్వహణ, నీటి వినియోగంపై స్పష్టమైన ప్రణాళిక అవసరమని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల విషయంలోనూ బీఆర్ఎస్ విమర్శలను టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ తప్పుబట్టారు. గత ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించిందని వెల్లడించారు.



20 కొత్త పింఛన్ మంజూరు పత్రాలు

- 5 కళ్యాణ లక్ష్మి ఒకటి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేసిన గ్రామ సర్పంచ్

విశాల భారతి, బిచ్కుంద; కామారెడ్డి జిల్లా, బిచ్కుంద మండలం, రాజుల గ్రామంలోని గురువారం రోజు, గ్రామ సర్పంచ్ జై కుమార్ ఉప సర్పంచ్ శిల్ప అజయ్ పటేల్ నూతనంగా మంజూరైన 20 కొత్త పింఛన్ల మరియు కళ్యాణ లక్ష్మి 5 మరియు సీఎం రిలీఫ్ ఫండ్ ఒకటి లబ్ధిదారులకు,గ్రామపంచాయతీ ఆవరణంలో, పెన్షన్ పత్రాలను కళ్యాణ లక్ష్మి చెక్కులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేశారు, ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా, గ్రామ సర్పంచ్ అన్నారు, పింఛన్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జై కుమార్ ఉప సర్పంచ్ శిల్ప అజయ్ పటేల్ మరియు సెక్రెటరీ సుధీర్ వార్డ్ సభ్యులు ప్రకాష్ సాయిలు సునీత సంతోష్ సంజు పటేల్ మొగులయ్య తదితరులు ,పాల్గొన్నారు.

తెలంగాణలో వేల కోట్ల ధాన్యం మాయం

మొదటిపేజీ తరువాయి

ఈ పరిణామం గుర్తుచేస్తోంది. అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం.. గతంలో సినిమా నిర్మాణ అవసరాల కోసం బండ్ల గణేష్ ఒక ప్రైవేటు ఫైనాన్షియర్ వద్ద భారీ మొత్తంలో అప్పు తీసుకున్నారు. ఆ అప్పును తిరిగి చెల్లించే క్రమంలో ఆయన ఇచ్చిన చెక్కులు బ్యాంకులో నగదుగా మారకపోవడంతో వివాదం మొదలైంది. దీంతో అప్పు ఇచ్చిన వ్యక్తి నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం కింద కోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారంపై సుదీర్ఘ విచారణ కొనసాగిన తర్వాత ఇరుపక్షాల వాదనలు పరిశీలించిన న్యాయస్థానం బండ్ల గణేష్‌ను దోషిగా నిర్ధారించింది. ఏడాది జైలు శిక్షతో పాటు రూ.95 లక్షల జరిమానా విధించింది. జరిమానా చెల్లించని పక్షంలో అదనపు జైలు శిక్ష కూడా అనుభవించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. అయితే ఈ తీర్పుతో న్యాయపరమైన పోరాటం పూర్తయినట్లు కాదు. పైకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు అవకాశం ఉండటంతో తదుపరి పరిణామాలు ఆసక్తికరంగా మారాయి. ఆయన తరపు న్యాయవాదులు బెయిల్ కోసం ప్రయత్నించడంతో పాటు తీర్పును ఉన్నత న్యాయస్థానంలో సవాల్ చేసే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. బండ్ల గణేష్ పేరు వినగానే తెలుగు సినీ ప్రేక్షకులకు ముందుగా గుర్తొచ్చేది ఆయన నిర్మించిన భారీ కమర్షియల్ సినిమాలు. పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కిన గబ్బర్ సింగ్ ఆయన నిర్మాతగా కెరీర్‌లో ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చింది. అంతేకాదు ఎన్టీఆర్ నటించిన బాద్‌షా, టెంపర్, అల్లు అర్జున్ నటించిన ఇద్దరమ్మాయిలతో వంటి చిత్రాలకు కూడా ఆయన నిర్మాతగా వ్యవహరించారు. నిర్మాతగా మాత్రమే కాకుండా నటుడిగా కూడా తనదైన ముద్ర వేశారు. మహేష్ బాబు నటించిన సరిలేరు నీకెవ్వరు సినిమాలో ప్రత్యేక పాత్రలో కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. అయితే సినిమా నిర్మాణం మాత్రమే ఆయన ఆదాయ వనరు కాదు. తెలంగాణలో పౌల్ట్రీ రంగంలోనూ బండ్ల గణేష్‌కు వ్యాపారాలు ఉన్నాయి. కోళ్లు, గుడ్ల సరఫరా, ఎగుమతులకు సంబంధించిన



వ్యాపార కార్యకలాపాలతో ప్రముఖ వ్యాపారవేత్తగా గుర్తింపు పొందారు. ఇలాంటి నేపథ్యం ఉన్న వ్యక్తి ఆర్థిక వివాదంలో చిక్కుకోవడం సహజంగానే చర్చకు దారితీస్తోంది. ఒకవైపు సినిమా రంగం, మరోవైపు వ్యాపార రంగం.. ఈ రెండింటిలోనూ ఆయన కొనసాగిస్తున్న ప్రయాణానికి తాజా న్యాయపరమైన పరిణామం ఎలాంటి ప్రభావం చూపుతుందనేది చూడాలి. ఇదిలా ఉంటే బండ్ల గణేష్ రాజకీయంగానూ తరచూ వార్తల్లో నిలుస్తుంటారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుపై ఆయనకు ఉన్న అభిమానం బహిరంగంగానే కనిపిస్తుంటుంది. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తోనూ ఆయనకు ప్రత్యేక అనుబంధం ఉంది. చంద్రబాబు ఏపీ ముఖ్యమంత్రి అయిన తర్వాత తిరుమలకు కాలినడకన వెళ్లి స్వామివారిని దర్శించుకున్న బండ్ల గణేష్.. అనంతరం చంద్రబాబును కలిసి వెంకటేశ్వర స్వామి ప్రసాదాన్ని అందజేశారు. ఇటీవల విజయవాడలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తలసేమియా బాధితుల కోసం ఏర్పాటు చేసిన బ్లడ్ బ్యాంక్ కార్యక్రమానికి కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నారా భువనేశ్వరిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మరోవైపు తన కూతురు జనని వివాహాన్ని కూడా అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు హాజరుకావడంతో పెళ్లి వేడుక పెద్ద వార్తగా మారింది. అంతకుముందు తన ఆస్తుల వేలానికి సంబంధించి ఒక బ్యాంకు వ్యవహారశైలిపై కూడా ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసి న్యాయపోరాటానికి దిగిన విషయం చర్చనీయాంశమైంది. మొత్తంగా చూస్తే బండ్ల గణేష్ చుట్టూ ఇప్పుడు సినిమా, వ్యాపారం, రాజకీయాలు, న్యాయపరమైన వివాదాలు అన్నీ ఒకేసారి చర్చకు వస్తున్నాయి. ఒకప్పుడు స్టార్ హీరోల సినిమాలను నిర్మిస్తూ భారీ విజయాలను తన ఖాతాలో వేసుకున్న ఆయన.. ఇప్పుడు చెక్ బౌన్స్ కేసులో ఎదుర్కొంటున్న తీర్పుతో మరోసారి వార్తల్లో నిలిచారు. అయితే ఈ కేసులో తదుపరి కీలక పరిణామం హైకోర్టులో జరిగే న్యాయపోరాటమే. అక్కడ ఆయనకు ఎలాంటి ఊరట లభిస్తుంది, శిక్షపై ఎలాంటి నిర్ణయం వెలువడుతుందనేది భవిష్యత్తులో తేలనుంది. ఈ ఘటనను కేవలం ఒక సినీ ప్రముఖుడి వ్యక్తిగత వివాదంగా మాత్రమే చూడలేం. సినిమా నిర్మాణంలో ఆర్థిక ప్రణాళికలు, ఫైనాన్షియర్లతో ఒప్పందాలు, అప్పుల చెల్లింపులు ఎంత కీలకమో కూడా ఇది స్పష్టం చేస్తోంది. తెరపై విజయాలు సాధించడం ఒక ఎత్తయితే, తెరవెనుక ఆర్థిక వ్యవహారాలను సక్రమంగా నిర్వహించడం మరో ఎత్తు. ప్రస్తుతం బండ్ల గణేష్‌కు ఎదురైన ఈ పరిణామం ఆయన సినీ, వ్యాపార ప్రయాణంలో ఎలాంటి మలుపు తీసుకురాబోతోందనేది ఆసక్తికరంగా మారింది.



ఝాన్సీ లక్ష్మీబాయి పోరాట స్ఫూర్తితో యువత దేశ నిర్మాణంలో ముందుండాలి

టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. లక్ష్మీనివాస్

రాజేంద్రనగర్, విశాల భారతి :

వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి ధైర్యసాహసాలు, పోరాట పటిమ, త్యాగనిరతి, దేశభక్తి నేటి యువతకు ఆదర్శప్రాయమని తెలంగాణ సోషల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ (టీఎస్ఎస్ఓ) రాష్ట్ర అధ్యక్షుడు ఎం. లక్ష్మీనివాస్ అన్నారు. ఝాన్సీ లక్ష్మీబాయి పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని యువత దేశ నిర్మాణంలో క్రియాశీలకంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సోషల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాజేంద్రనగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలను విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎం. లక్ష్మీనివాస్ ఝాన్సీ లక్ష్మీబాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం వీరోచితంగా పోరాడిన ఝాన్సీ లక్ష్మీబాయి జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే యువతలో దేశభక్తి, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు. స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రను ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని, వారి ఆశయాలు, ఆదర్శాలను ఆచరణలో పెట్టి దేశ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా విద్యార్థినులు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగుతూ విద్య, ఉద్యోగ, రాజకీయ, సామాజిక తదితర అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. మహిళా సాధికారతకు యువత ప్రాధాన్యతనిస్తూ సమాజంలో మహిళలకు సమాన అవకాశాలు, గౌరవం కల్పించే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో చైతన్యం, దేశభక్తి, సామాజిక స్పృహను పెంపొందించడమే టీఎస్ఎస్ఓ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్ గౌడ్, రాజేంద్రనగర్ మండల కమిటీ నాయకులు, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు, నెలవారీ ఆర్థిక భరోసా కల్పించడమే చేయూత పింఛన్ల లక్ష్యం

విశాలభారతి, ధర్పల్లి; ఆర్థికంగా వెనుకబడి ఉన్న కుటుంబాలకు నెలవారీ ఆర్థిక భరోసా కల్పించడమే,చేయూత పింఛన్ల లక్ష్యమని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సూచించారు. గురువారం ధర్పల్లి మండల కేంద్రంలోని గురడి కాపు కళ్యాణ మండపంలో నిర్వహించిన, చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బలుగు బలహీన వర్గాల అభివృద్ధికి, ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా ఎన్నో పథకాలు అందజేస్తుందని, వాటిలో భాగంగానే ఏడు రకాల చేయూత పింఛన్లను వివిధ వర్గాల వారికి ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పించడానికి అందజేస్తుందని, వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మండలంలో 408 మంది పింఛన్ల లబ్ధిదారులకు గుర్తింపు కార్డులను, మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి అందజేశారు. దేశంలో ఎక్కువగా ఉన్న బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి పథకాలు లేవని, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలోని పేద ప్రజలకు అండగా నిలిచే పథకాలు కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తాహిర్, డిసిసి వైస్ ప్రెసిడెంట్ చిన్న బాలరాజ్, మనోహర్ రెడ్డి,మండల అధ్యక్షుడు గాదె నరేష్ , టీ.మహేందర్, రమేష్, ధర్పల్లి సర్పంచ్ సిహెచ్ .శ్రీనివాస్,సిహెచ్.నరసయ్య,ఎ.గంగారెడ్డి,సురేందర్ గౌడ్ , ఆయా గ్రామాల్లో సర్పంచులు నాయకులు, అధికారులు తాసిల్దార్ శాంతా,ఎంపీడీవో మారుతి,సూపరింటెండ్ సారంగపాణి, సిబ్బంది సుధాకర్ గంగాధర్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

భారత్ ప్రపంచాన్ని నడిపించే శక్తి కావాలి

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ప్రపంచ రాజకీయాల్లో భారత్ స్థానం రోజురోజుకూ మారుతోంది. ఒకప్పుడు అంతర్జాతీయ వేదికపై తనదైన గళాన్ని వినిపిస్తూ, కీలక పరిణామాల్లో మధ్యవర్తిగా వ్యవహరించిన భారత్.. ఇప్పుడు కొన్ని ముఖ్యమైన అంతర్జాతీయ పరిణామాలను ప్రేక్షకుడిలా చూస్తోందనే విమర్శలు తెరపైకి వస్తున్నాయి. ముఖ్యంగా అమెరికా, ఇరాన్ మధ్య శాంతి చర్చల్లో పాకిస్థాన్ కీలక పాత్ర పోషిస్తుండగా.. భారత్ మాత్రం ఆ వ్యవహారంలో కనిపించకపోవడంపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. చికాగో విశ్వవిద్యాలయంలో విద్యార్థులతో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశ రాజకీయాల్లోనే కాకుండా విదేశాంగ విధానంపై కూడా చర్చకు దారితీశాయి. భారత్ వంటి పెద్ద దేశం అంతర్జాతీయ పరిణామాల్లో పక్కన నిలబడటం ఆందోళనకరమని రాహుల్ అభిప్రాయపడ్డారు. ప్రపంచ రాజకీయాల్లో దేశ పరిమాణం మాత్రమే కాదు, ఆ దేశం తీసుకునే నిర్ణయాలు, చూపించే చొరవ, ఇతర దేశాలపై ఉండే ప్రభావం కూడా ముఖ్యమని ఆయన వ్యాఖ్యల సారాంశం. రాహుల్ గాంధీ ప్రస్తావించిన ప్రధాన అంశం అమెరికా, ఇరాన్ మధ్య జరుగుతున్న శాంతి ప్రయత్నాల్లో పాకిస్థాన్ పాత్ర. భారత్‌కు అమెరికాతోనూ, ఇరాన్‌తోనూ దౌత్య సంబంధాలు ఉన్నాయి. అంతేకాకుండా పశ్చిమాసియాలో భారత ప్రయోజనాలు ఎంతో కీలకంగా ఉన్నాయి. ఇంధన అవసరాలు, వాణిజ్యం, అక్కడ నివసిస్తున్న భారతీయుల భద్రత వంటి అనేక అంశాలు ఈ ప్రాంత పరిణామాలతో ముడిపడి ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో రెండు దేశాల మధ్య చర్చలకు పాకిస్థాన్ ప్రాధాన్యం



పొందుతుంటే, భారత్ మాత్రం చురుకైన పాత్ర పోషించకపోవడం ఆశ్చర్యకరమని రాహుల్ పేర్కొన్నారు. అయితే ఈ వ్యాఖ్యల్లో కేవలం పాకిస్థాన్‌తో పోలిక మాత్రమే లేదు. అంతర్జాతీయ వ్యవహారాల్లో భారత్ తనకున్న దౌత్యపరమైన అవకాశాలను ఎంతవరకు ఉపయోగించుకుంటోందనే ప్రశ్న కూడా ఉంది. ఒకప్పుడు ప్రపంచ సమస్యల పరిష్కారంలో భారత్ కీలక భాగస్వామిగా ఉండేది. ఇప్పుడు కూడా అలాంటి స్థాయిని కొనసాగించాలంటే కేవలం సంబంధాలు కొనసాగించడం సరిపోదు. అవసరమైన సందర్భాల్లో ముందుకొచ్చి చర్చలకు దిశానిర్దేశం చేసే సామర్థ్యం కూడా ఉండాలి. ఇదే విషయాన్ని రాహుల్ తన ప్రసంగంలో ప్రధానంగా ప్రస్తావించారు. భారత్ గత చరిత్రను గుర్తుచేస్తూ రాహుల్ గాంధీ అలీనోద్యమ స్ఫూర్తిని మరోసారి ప్రస్తావించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అమెరికా, సోవియట్ యూనియన్ అనే రెండు శక్తివంతమైన కూటముల్లో ఏదో ఒకదానివైపు వెళ్లకుండా, స్వతంత్ర విదేశాంగ విధానాన్ని అనుసరించేందుకు భారత్ ప్రయత్నించింది. జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వంలో అలీనోద్యమం ద్వారా ప్రపంచ దేశాల మధ్య ప్రత్యేక గుర్తింపును సంపాదించింది. అభివృద్ధి చెందుతున్న దేశాల గొంతుకగా నిలుస్తూ అంతర్జాతీయ రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకుంది. ఇప్పుడు కూడా భారత్ అదే తరహాలో స్వతంత్రంగా వ్యవహరించాలని రాహుల్ ఆకాంక్షించారు. అమెరికా లేదా చైనా వంటి శక్తుల ప్రయోజనాలకు అనుగుణంగా కాకుండా, భారత జాతీయ ప్రయోజనాల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఏర్పడిన అంతర్జాతీయ భద్రతా వ్యవస్థలో పాశ్చాత్య దేశాల ఆధిపత్యం ఎక్కువగా ఉన్నప్పటికీ, భవిష్యత్తులో ప్రపంచ వ్యవస్థ అలా ఒక్క నాగరికత ఆధారంగా ఉండబోదని విశ్లేషించారు. అమెరికా, చైనా, భారత్, రష్యా వంటి విభిన్న శక్తుల భాగస్వామ్యంతోనే కొత్త ప్రపంచ క్రమం ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు. ఇక ప్రధాని నరేంద్ర మోదీ విదేశాంగ విధానంపై రాహుల్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వంటి నేతలతో వ్యక్తిగత సంబంధాలు ఉన్నంత మాత్రాన దేశానికి దౌత్యపరమైన ప్రయోజనాలు లభిస్తాయని భావించడం సరికాదని ఆయన విమర్శించారు. అంతర్జాతీయ రాజకీయాలు వ్యక్తిగత స్నేహాల ఆధారంగా నడవవని స్పష్టం చేశారు. ప్రతి దేశాధినేత తన దేశ ఆర్థిక వ్యవస్థ, భద్రత, రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగానే నిర్ణయాలు తీసుకుంటారని వివరించారు. ఒక నాయకుడికి మరో నాయకుడిపై వ్యక్తిగతంగా మంచి అభిప్రాయం ఉన్నప్పటికీ, దేశ ప్రయోజనాల విషయంలో మాత్రం రాజీ పడరని ఆయన చెప్పుకొచ్చారు. ఈ వ్యాఖ్యలు విదేశాంగ విధానంలో వ్యక్తిగత సంబంధాలకంటే సంస్థాగత దౌత్యం, వ్యూహాత్మక భాగస్వామ్యాలు, దీర్ఘకాలిక ప్రయోజనాలే కీలకమనే అంశాన్ని ముందుకు తెచ్చాయి. అయితే మోదీ వ్యక్తిగత దౌత్యం వల్ల భారత్‌కు లాభాలు చేకూరాయా లేదా అనే అంశంపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ప్రభుత్వం అనేక దేశాలతో సంబంధాలను బలోపేతం చేసిందని అధికార పక్షం చెబుతుంటే, ఆ సంబంధాలను అంతర్జాతీయ ప్రభావంగా మార్చడంలో ఇంకా మెరుగైన అవకాశాలు ఉన్నాయని ప్రతిపక్షం వాదిస్తోంది. మొత్తంగా చూస్తే, చికాగో విశ్వవిద్యాలయంలో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు కేవలం మోదీ ప్రభుత్వంపై రాజకీయ విమర్శలుగా మాత్రమే చూడాల్సినవి కావు. ప్రపంచ రాజకీయాల్లో భారత్ తన స్థానాన్ని ఎలా నిర్మించుకోవాలనే విస్తృతమైన చర్చకు ఇవి తెరతీశాయి. అమెరికా, చైనా మధ్య పెరుగుతున్న పోటీ, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, ఇర

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి ఉత్సవాలు



మునగాల: విశాల భారతి: మండల పరిధిలోని రేపాల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ 107వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్యాల నర్సిరెడ్డి గారు మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందాలని అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది దానిలో భాగంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు ఇందిరా గాంధీ పుట్టిన సందర్భంగా ,ఇందిరా బీమా పథకాన్ని ఈరోజు ప్రవేశ పెట్టినారు ,ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెజవాడ సీతారాములు గారు మాట్లాడుతూ ఇందిరాగాంధీ జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు సంవత్సరాలు కాలంలో అనేక సంక్షేమ ప్రభుత్వ పథకాలు ప్రవేశ పెడుతూ ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందాలని నిరంతరం రేషన్ కార్డు ,ఇందిర మ్మ ఇల్లు ,అన్నిరకాల పింఛన్ ,ఇందిర బీమా , పథకాలు ప్రవేశ పెట్టి ప్రతి ఒక్కరు అభివృద్ధి బాటలో నిలవాలని ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలియజేశారు. బత్తులనరసయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతు కోరిన సత్యవతి రాథోడ్

- రాజేష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు



మహబూబాబాద్ జిల్లా విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్: వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని లైబ్రరీలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సత్యవతి రాథోడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి రాజేష్ రెడ్డికి పట్టభద్రులు మద్దతు తెలిపి, అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. పట్టభద్రుల ఓటర్లు ఎన్నికల్లో కీలక పాత్ర పోషించాలని, బీఆర్ఎస్ అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. జిల్లా కేంద్రంలోని లైబ్రరీ వేదికగా పట్టభద్రులతో మమేకమై ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థికి మద్దతు కూడగట్టే ప్రయత్నం చేశారు.

దొంగరి మోహన్ రావు మృతి కలకోవ గ్రామానికి తీరని లోటు

- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసర్ల కోటేశ్వరరావు



మునగాల :విశాల భారతి: మండల పరిధిలోని కలకోవా గ్రామానికి చెందిన దొంగరి మోహన్ రావు మృతి కలకోవా గ్రామానికి తీరనిలోటని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాసర్ల కోటేశ్వరావు అన్నారు మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ అభిమానిగా. సింగిలవిండో డైరక్టర్ గా మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ గారు పుట్టిన రోజు సంతోషం గా ఉన్న. దొంగరి మోహనరావు గారు చనిపోయారని వారి ఆత్మకు శాంతి చేకూరాలని. పార్థివ దేహానికి మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. కాసార్ల కోటయ్య గారు పూల మాల వేసి. నివాళులు అర్పించటం జరిగింది. మండలపార్టీ ప్రధాన కార్యదర్శి. జిల్లపెల్లి. వెంకటేశ్వర్లు. గ్రామ శాఖ అధ్యక్షులు పనస శంకర్. మాజీ సర్పంచ్ చిర్రా శ్రీనివాస్. గన్నా నర్సింహారావు. దొంగరి అప్పారావు. పనస సైదులు. మహిళా కార్యదర్శి గుండు భద్రమ్మ. పనస లక్ష్మి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

కుమారుడి మరణాన్ని జీర్ణించుకోలేక తల్లి ఆత్మహత్య



చౌటుప్పల్,విశాల భారతి: చౌటుప్పల్ లో విషాదకర ఘటన చోటుచేసుకుంది. 18 నెలల కుమారుడు మృతి చెందిన బాధను తట్టుకోలేక ఓ తల్లి ఆత్మహత్య చేసుకుంది. హనుమాన్ నగర్ లో నివాసం ఉంటున్న మొదల పావని (భర్త రవి, వయసు 22) తన కుటుంబంతో బ్రతుకుతెరువు కోసం సూర్యాపేట జిల్లా ఎల్కారం గ్రామం నుండి చౌటుప్పల్ కు వచ్చి నివాసం ఉంటోంది. వారి కుమారుడు హేమంత్ (18 నెలలు) ఆడుకుంటూ గత ఆగస్టు 9వ తేదీన నాస్టల్ గోలీలు మింగి అనారోగ్యానికి గురయ్యాడు. చికిత్స పొందుతూ 15 రోజుల క్రితం మృతి చెందాడు. అప్పటి నుండి పావని తన కొడుకు మరణాన్ని జీర్ణించుకోలేక తీవ్ర మనస్థాపానికి గురైంది. గురువారం ఉదయం సుమారు 8:30 గంటల సమయంలో భర్త రవి కూరగాయలు తెచ్చుటకు మార్కెట్ కు వెళ్లగా, ఇంట్లో పావని ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆమె మృతదేహాన్ని చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆమె తల్లి రావుల సైదమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

గ్రంథాలయాలు సమాజానికి విజ్ఞాన కేంద్రాలు

- తరతరాలకు మార్గదర్శకాలు
- పుస్తక పఠనంతో వ్యక్తిత్వ వికాసం, ఉన్నత లక్ష్యాల సాధన సాధ్యం
- 59వ గ్రంథాలయ వారోత్సవాల్లో రంగోళి పోటీలు



మహబూబాబాద్ జిల్లా విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్: గ్రంథాలయాలు సమాజానికి విజ్ఞాన సంపదను అందించే కీలక కేంద్రాలని, విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడంతో పాటు వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని టీజీ ఎస్‌డబ్ల్యూఆర్ఎస్/జేసీ(జీ) ప్రిన్సిపాల్ దాసరి ఉమామహేశ్వరి అన్నారు. పుస్తక పఠనం జీవితానికి దిశానిర్దేశం చేస్తుందని, నిరంతర అధ్యయనం మనిషిని ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహిస్తున్న 59వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గురువారం హైస్కూల్ స్థాయి విద్యార్థులకు రంగోళి (ముగ్గుల) పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న దాసరి ఉమామహేశ్వరి మాట్లాడుతూ.. ఒక పుస్తకం ఒక వ్యక్తి జీవితాన్ని మార్చగలిగితే, ఒక గ్రంథాలయం మొత్తం తరాన్ని ప్రభావితం చేయగలదని అన్నారు. పుస్తకాలు చదివే అలవాటు విజ్ఞానాన్ని పెంచడమే కాకుండా, ఆత్మవిశ్వాసంతో జీవితంలో ముందుకు సాగేందుకు అవసరమైన ఆలోచనా శక్తిని అందిస్తుందని తెలిపారు. విద్యార్థులు గ్రంథాలయాలకు వెళ్లడం, వివిధ అంశాలపై పుస్తకాలను చదవడం తమ దినచర్యలో భాగం చేసుకోవాలని సూచించారు. చదువుతో పాటు సామాజిక అవగాహన, సృజనాత్మకత, క్రమశిక్షణ పెంపొందించుకోవాలని, పఠన అలవాటును చిన్ననాటి నుంచే కొనసాగిస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని పేర్కొన్నారు. గ్రంథాలయాలు అందించే విజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన రంగోళి పోటీలు విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు, కళాత్మక ప్రతిభను ప్రోత్సహించేందుకు దోహదపడ్డాయి. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్లు జి. విజేందర్, రుద్రారపు వీరేందర్, ఉపాధ్యాయులు ప్రవీణ్, సురాంబా, అనుజ, హిమబిందు, వినోద, సిబ్బంది బొడ్డుపల్లి భూలక్ష్మి, యాదమ్మ, గ్రంథాలయ పాఠకులు, పుస్తక ప్రియులు పాల్గొన్నారు.

లంబాడీల ఆత్మగౌరవాన్ని కించపరిస్తే ఖబడ్దార్

- డిసెంబర్ 9న హైదరాబాద్‌లో సేవాలాల్ సేన భారీ బహిరంగ సభ
- భూక్యా రవినాయక్

బయ్యారం విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.:



లంబాడీ జాతి ఆత్మగౌరవాన్ని, ఆరాధ్య దైవం సంత్ శ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ గౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలను ఏమాత్రం సహించేది లేదని సేవాలాల్ సేన తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి భూక్యా రవినాయక్ హెచ్చరించారు. గిరిజనుల అసలు సమస్యలను పక్కనపెట్టి రెండు తెగల మధ్య విభేదాలు, విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ ప్రయోజనాలు పొందే ప్రయత్నాలను తక్షణమే మానుకోవాలని హితవు పలికారు. లంబాడీల ఆత్మగౌరవాన్ని చాటిచెప్పేందుకు డిసెంబర్ 9న హైదరాబాద్‌లో సేవాలాల్ సేన ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ సోషల్ మీడియా వేదికగా చేస్తున్న వ్యాఖ్యలను నిశితంగా గమనిస్తున్నామని, లంబాడీ సమాజాన్ని లక్ష్యంగా చేసుకుని సంత్ సేవాలాల్ మహారాజ్‌ను కించపరిచేలా మాట్లాడటం కోట్లాది మంది బంజారాల మనోభావాలను దెబ్బతీయడమేనని మండిపడ్డారు. ఒక గిరిజన తెగను మరో తెగకు శత్రువుగా చిత్రీకరించడం గిరిజన ఐక్యతకు గొడ్డలిపెట్టు అని విమర్శించారు.

జీవో నంబర్ 3 రద్దయినప్పుడు పోరాటం ఎక్కడ?

2020లో గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాల్లో కీలకంగా ఉన్న జీవో నంబర్ 3ను సుప్రీం కోర్టు రద్దు చేసినప్పుడు గిరిజన యువత భవిష్యత్తు తీవ్ర సంక్షోభంలో పడిందని గుర్తుచేశారు. ఆ జీవో స్థానంలో ప్రత్యామ్నాయ చట్టం తీసుకురావాలనే అంశంపై ఎంతటి పోరాటం చేశారో డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ సమాజానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నేటికీ ఏజెన్సీ ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలు లేక గిరిజన యువత నిరాశలో ఉందని, తండాలు, గూడేల్లో రహదారులు, విద్య, తాగునీరు, వైద్యం వంటి కనీస సౌకర్యాలు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో జీవో నంబర్ 3 స్థానంలో ప్రత్యామ్నాయ చట్టం తీసుకొచ్చే దిశగా ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో, తెలంగాణలో గిరిజనుల హక్కులు, అభివృద్ధి, నిరుద్యోగ సమస్యలపై దృష్టి పెట్టాల్సిన నాయకులు తెగల మధ్య వివాదాలకు ఆజ్యం పోయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

తెగల మధ్య చిచ్చు కాదు..

గిరిజనుల హక్కుల కోసం పోరాటం కావాలి!

లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలంటూ మాట్లాడటం, బంజారా సమాజంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం, సంత్ సేవాలాల్ మహారాజ్‌ను అవమానించేలా వ్యవహరించడం సహించరాని చర్యలని భూక్యా రవినాయక్ స్పష్టం చేశారు. గిరిజన సమాజంలో చీలికలు సృష్టించే రాజకీయాలకు స్వస్తి పలకాలని, ప్రజల సమస్యలపై నిజమైన ఉద్యమాలు చేపట్టాలని సూచించారు. "మా సహనాన్ని చేతగానితనంగా భావించవద్దు. మా పోరాటం ఏ గిరిజన తెగకు వ్యతిరేకం కాదు. మా జాతి ఆత్మగౌరవం కోసం, హక్కుల పరిరక్షణ కోసం, గిరిజనుల భవిష్యత్తు కోసం సాగుతుంది. మా ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ గౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలను ఉపేక్షించేది లేదు" అని హెచ్చరించారు.

డిసెంబర్ 9న హైదరాబాద్‌లో బంజారా సత్తా చాటుదాం!

లంబాడీల ఆత్మగౌరవ పరిరక్షణ, సంత్ సేవాలాల్ మహారాజ్ గౌరవం, బంజారా సమాజ ఐక్యతను చాటిచెప్పే లక్ష్యంతో డిసెంబర్ 9న హైదరాబాద్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్రంలోని లంబాడీ సోదరులు, యువత, మహిళలు, మేధావులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని భూక్యా రవినాయక్ పిలుపునిచ్చారు. జాతి గౌరవం, హక్కుల పరిరక్షణ విషయంలో బంజారా సమాజం ఐక్యంగా నిలవాలని కోరారు.

ఉపాధి హామీతో రైతుల బావుల్లో పూడికతీత చేపట్టాలి



- సాగు ఖర్చుల భారంతో సతమతమవుతున్న రైతులకు ఊరట కల్పించాలి
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కట్టెబోయిన శ్రీనివాస్ డిమాండ్

గార్ల విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్

ప్రకృతి వైపరీత్యాలు, ఎల్‌నినో ప్రభావాలు, పెరుగుతున్న సాగు ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు ఊరట కల్పించేలా ఉపాధి హామీ పథకం కింద వ్యవసాయ బావుల్లో పూడికతీత పనులు చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం (బీకేఎంయూ) జిల్లా అధ్యక్షుడు కట్టెబోయిన శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గార్ల మండల స్థాయి ప్రజా సంఘాల సమావేశం స్థానిక గిరిప్రసాద్ భవనంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ పెట్టుబడులు అంతకంతకూ పెరుగుతుండటంతో రైతులు తీవ్ర ఆర్థిక ఒత్తిడికి గురవుతున్నారని, సొంత ఖర్చులతో బావుల్లో పూడికతీత పనులు చేపట్టడం భారంగా మారిందని పేర్కొన్నారు. బావుల్లో పూడిక పేరుకుపోవడంతో నీటి నిల్వ సామర్థ్యం తగ్గి, సాగునీటి లభ్యతపై ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా వ్యవసాయ బావుల్లో పూడికతీత పనులకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ పనులు అమలు చేస్తే బావుల నీటి నిల్వ సామర్థ్యం పెరిగి సాగుకు ప్రయోజనం కలగడంతో పాటు గ్రామీణ వ్యవసాయ కార్మికులకు స్థానికంగానే ఉపాధి లభిస్తుందని తెలిపారు. రైతులకు సాగునీటి భరోసా కల్పించడం, వ్యవసాయ కూలీలకు పని కల్పించడం రెండింటినీ సమస్వయం చేసేలా గ్రామీణ ఉపాధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రైతులు, వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించి, వ్యవసాయానికి దోహదపడే పనులను ఉపాధి హామీ పథకంలో చేర్చి తక్షణమే అమలు చేయాలని కట్టెబోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాగం రమేష్, మేదర మెట్ల గిరిప్రసాద్, ధూపాటి జనార్ధన్, భుక్య హరినాయక్, రాగం సత్యం, ఇల్బురీ వెంకన్న, భూక్య శ్రీను, చౌకాల బిక్షం, యశ్వంత్ పాల్గొన్నారు.

వైద్య సేవల్లోనే కాదు,ఆధ్యాత్మిక సేవల్లోనూ తనదైన ముద్ర!

- శివస్వాములకు అన్నదానానికి ముందుకొచ్చిన ప్రశాంతి హాస్పిటల్ అధినేత:డా.ఇ.ప్రశాంతి రెడ్డి



చౌటుప్పల్,విశాల భారతి: వైద్య సేవలతో ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తూ... మరోవైపు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అండగా నిలుస్తూ సేవా మార్గంలో ముందుకు సాగుతున్నారు ప్రశాంతి హాస్పిటల్ అధినేత డా. ఇ. ప్రశాంతి రెడ్డి (ఎం.బి.బి.ఎస్.). వృత్తిపరమైన బాధ్యతలకే పరిమితం కాకుండా, భక్తి కార్యక్రమాల్లోనూ తనవంతు సహకారం అందిస్తూ సమాజం పట్ల తనకున్న సేవా భావాన్ని చాటుకుంటున్నారు. చౌటుప్పల్ పట్టణంలోని పులి వెందుల రోడ్డులో గల నూతన శివాలయం శ్రీ మోక్షలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాసం సందర్భంగా పలువురు భక్తులు 41 రోజుల పాటు శివమాల ధరించి భక్తిశ్రద్ధలతో దీక్ష చేపట్టారు. ఈ శివస్వాములకు అన్నదానం నిర్వహించేందుకు డా. ఇ.ప్రశాంతి రెడ్డి స్వచ్ఛందంగా ముందుకు రావడం విశేషం. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం మహోన్నతమైన సేవ అనే భావనతో శివస్వాములకు అన్నదానం చేయడానికి ముందుకు రావడం ఆమె సేవాదృక్పథానికి నిదర్శనం. వైద్య రంగంలో రోగులకు చికిత్స అందిస్తూ ఆరోగ్యాన్ని ప్రసాదించే వైద్యురాలిగా, ఆధ్యాత్మిక రంగంలో భక్తులకు అన్నదానం అందించే సేవామూర్తిగా డా. ప్రశాంతి రెడ్డి రెండు రంగాల్లోనూ తన ప్రత్యేకతను చాటుకుంటున్నారు. సేవ చేయడానికి పదవి, హోదా అవసరం లేదని... సేవ చేయాలనే మంచి మనసు ఉంటే చాలని తన కార్యాచరణ ద్వారా నిరూపిస్తున్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆదిమూలం శంకర్ గురు స్వామి, వీరమల్ల దాసు గౌడ్, కుక్కల నరసింహ, బోయిని నరసింహ యాదవ్, గోగులోతు శంకర్ నాయక్, దోర్నాల గజేందర్, నరసింహ ఎల్ఐసి, ముప్పిడి కృష్ణ, కందగట్ల శ్రీను, పున్న శివ, భీమనగొని బాల శివ తదితరులు పాల్గొన్నారు.

వడ్లం ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభం కాని స్టడీ అవర్స్



విశాల భారతి,పెద్ద కొడప్గల్: మండలంలోని వడ్లం గ్రామం ప్రభుత్వ పాఠశాలలోపదిహేను రోజులైనా స్టడీ అవర్స్ ప్రారంభం అవ్వకపోవడంతో విద్యార్థుల తల్లి దండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పదో తరగతి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి, వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రభుత్వం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా మండలంలోని పలు పాఠశాలల్లో సాయంత్రం వేళ ప్రత్యేక తరగతులు ప్రారంభమయ్యాయి. అయితే వడ్లం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాత్రం ఇప్పటివరకు ప్రత్యేక తరగతులు ప్రారంభం కాకపోవడం చర్చనీయాంశంగా మారింది. ప్రత్యేక తరగతులు ప్రారంభమై సుమారు పదిహేను రోజులు గడుస్తున్నప్పటికీ వడ్లం పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ అవర్స్ నిర్వహించడం లేదని తెలుస్తోంది. దీంతో విద్యార్థులు ప్రతిరోజూ సాయంత్రం 4:30 గంటలకే పాఠశాల నుంచి ఇళ్లకు వెళ్లిపోతున్నారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్షల సమయం ఎంతో కీలకం. ఈ సమయంలో పాఠశాలలోనే అదనపు సమయం కేటాయించి పాఠ్యాంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సి ఉంది. సందేహాలను నివృత్తి చేయడం, వెనుకబడిన విద్యార్థులపై దృష్టి సారించడం, పరీక్షలకు సన్నద్ధం చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉంది. కానీ ప్రత్యేక తరగతులు నిర్వహించకపోవడంతో విద్యార్థులు అదనపు అభ్యాస సమయాన్ని కోల్పోతున్నారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలో స్టడీ అవర్స్ నిర్వహించకుండా ఉపాధ్యాయులు సాధారణ సమయాలకే పరిమితమవుతున్నారని గ్రామస్తులు, తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం విద్యా ప్రమాణాలను పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో వాటి అమలు కనిపించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మార్నింగ్ వాక్‌లో పట్టభద్రులను కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డికి మద్దతు కోరిన సత్యవతి రాథోడ్

- ముత్యాలమ్మ తల్లి దర్శనంతో ప్రచార ప్రారంభం.. మజీద్ పాన్ షాప్ వద్ద ప్రచారం



మహబూబాబాద్ జిల్లా విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్: వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మహబూబాబాద్ పట్టణంలో పర్యటించారు. తొలుత పట్టణంలోని ముత్యాలమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో మార్నింగ్ వాక్‌కు వచ్చిన పట్టభద్రులను నేరుగా కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పట్టభద్రుల ఓటర్లను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పట్టణంలోని మజీద్ పాన్ షాప్ వద్దకు వెళ్లి అక్కడి వారిని కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారితో కలిసి ఫోటో దిగుతూ బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డికి మద్దతు తెలిపి గెలిపించాలని కోరారు. అర్హులైన పట్టభద్రులందరూ ఓటు నమోదు చేసుకుని ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ మాలోతు కవిత, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ కుమారి బిందు ఆంగోత్, రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు రాకేష్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, పర్కాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యుడు మహబూబ్ పాషా, మార్నేని రఘు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బాలలపై లైంగిక దాడులు, మానవ అక్రమ రవాణా పై అవగాహన

- ఆటలు.. పాటలతో విద్యార్థులకు అవగాహన.



మహబూబాబాద్ జిల్లా విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్: బాలలపై లైంగిక దాడులు, మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు వంటి సామాజిక సమస్యలపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాలలపై లైంగిక దాడుల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలికల ఉన్నత పాఠశాల, బస్టాండ్ సెంటర్, గురుకుల పాఠశాలలో ఈ కార్యక్రమాలు చేపట్టారు. కళారంజని సందీప్ కళాబృందం, టీమ్ అర్జున్, కృష్ణంరాజు బృందాలు ఆటలు, పాటలు, కళారూపాల ద్వారా విద్యార్థులకు సామాజిక అంశాలను వివరిస్తూ చైతన్యం కల్పించాయి. మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాలికలపై జరుగుతున్న లైంగిక దాడులు, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, బాధితులు సహాయం పొందేందుకు అందుబాటులో ఉన్న టోల్ ఫ్రీ నంబర్లపై అవగాహన కల్పించారు. వినోదాత్మక కార్యక్రమాల ద్వారా విద్యార్థులు సులభంగా అర్థం చేసుకునేలా, సమస్యలపై ధైర్యంగా స్పందించేలా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎంఎం టీమ్ సభ్యులు సమర, శిరీష, ఏహెచ్‌టీయూ అరుణ, భరోసా టీమ్ బేబీ, షేర్ ఎన్జీవో టీమ్, ఆర్‌టీఎస్ టీమ్ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ ప్రభుత్వ పాఠశాల పరిసరాలను శుభ్రపరిచిన మున్సిపల్ చైర్‌పర్సన్

- తక్షణ స్పందనతో అందరి ప్రశంసలు

చౌటుప్పల్,విశాల భారతి: మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మార్గదర్శకత్వంలో, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి మరియు మౌలిక సదుపాయాల కల్పనపై ఆయన చూపిస్తున్న ప్రత్యేక చొరవను ఆదర్శంగా తీసుకుంటూ,చౌటుప్పల్ మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ తక్షణ స్పందనతో అందరి ప్రశంసలు అందుకున్నారు. చౌటుప్పల్‌లోని బంగారుగడ్డ ప్రాంతంలో గల ప్రాథమిక పాఠశాలల్లో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యలను అక్కడి ఉపాధ్యాయ బృందం ఫోన్ ద్వారా చైర్‌పర్సన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై వెంటనే స్పందించిన ఆమె, స్వయంగా పాఠశాలలకు వెళ్లి అక్కడి పరిసరాలను, వాతావరణాన్ని పరిశీలించారు. పాఠశాల ఆవరణలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని, మురికిని మరియు ముఖ్యంగా విద్యార్థులకు ఇబ్బందిగా మారిన పిచ్చి మొక్కలను జేసీబీ సహాయంతో పూర్తిగా తొలగింపజేశారు. తొలగించిన వ్యర్థాలను ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డుకు తరలించి, పాఠశాల పరిసరాలను అత్యంత పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. ఫోన్ చేసిన వెంటనే స్పందించి, ఒక్క రోజులోనే సమస్యను పరిష్కరించిన చైర్‌పర్సన్ పనితీరు పట్ల ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడిన చైర్‌పర్సన్, పాఠశాల అభివృద్ధికి సంబంధించి ఇంకా ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని, విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.



బట్టు అంజన్న నగర్‌లో సీపీఎంకు పెరుగుతున్న ఆదరణ

- ఆపద వేళ ఆర్థిక అండగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం
- 18 నుంచి 59 ఏళ్ల వయస్సు వారికి వర్తింపు
- అర్హులు నమోదు చేసుకోవాలి

విశాల భారతి

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని అర్హులైన కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేసేందుకు చర్యలు చేపడుతోంది. కుటుంబంలో సంపాదించే వ్యక్తి మరణించిన సందర్భంలో ఆ కుటుంబం ఆర్థికంగా కుంగిపోకుండా రూ.5 లక్షల జీవిత బీమా పరిహారం అందించాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని రూపొందించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం కుటుంబాలకు భరోసా కల్పించే దిశగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తోంది.



రూ.5 లక్షల బీమా రక్షణ.

ఈ పథకం కింద ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత కలిగిన కుటుంబాలకు చెందిన 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల ఉపాధి పొందే సభ్యులకు జీవిత బీమా వర్తించనుంది. అనుకోని ప్రమాదం లేదా కుటుంబ సభ్యుడి మరణంతో జీవనాధారం కోల్పోయే కుటుంబాలకు బీమా మొత్తం ఆర్థికంగా కొంత ఊరటనివ్వనుంది. కుటుంబ సభ్యుల భవిష్యత్తుకు భరోసా కల్పించడంలో ఈ పథకం కీలకంగా మారనుంది.

నమోదుకు ఎక్కడ సంప్రదించాలి?

గ్రామీణ ప్రాంతాల్లో గ్రామపంచాయతీ కార్యాలయాలు, గ్రామస్థాయి అధికారులు, సంబంధిత ప్రత్యేక నమోదు కేంద్రాల ద్వారా పథక వివరాలు తెలుసుకోవచ్చు. పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కార్యాలయాలు లేదా ప్రభుత్వం ఏర్పాటు చేసే ప్రత్యేక నమోదు కేంద్రాలను సంప్రదించి దరఖాస్తు ప్రక్రియపై సమాచారం పొందాలి. ప్రభుత్వం ప్రకటించే నమోదు తేదీలు, అధికారిక మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులు తమ వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది.

అవసరమైన పత్రాలు సిద్ధం చేసుకోవాలి.

బీమా నమోదు కోసం ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బీమా పొందే వ్యక్తి వివరాలు, నామినీ వివరాలు, మొబైల్ నంబర్ తదితర పత్రాలను సిద్ధం చేసుకోవాలి. బీమా పొందే వ్యక్తి తన నామినీ వివరాలను సక్రమంగా నమోదు చేయించుకోవడం ద్వారా భవిష్యత్తులో పరిహారం పొందే ప్రక్రియ సులభతరం అవుతుంది.

అర్హులు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచే ఈ పథకంపై గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. అర్హులైన ప్రతి కుటుంబం ప్రభుత్వ మార్గదర్శకాలను తెలుసుకొని, నమోదు ప్రక్రియ ప్రారంభమైనప్పుడు అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలి. కుటుంబంలో సంపాదించే వ్యక్తిని కోల్పోయినప్పుడు ఎదురయ్యే ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రూ.5 లక్షల బీమా భరోసా ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.

మహిళా భవన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సర్పంచ్ చింత రవి

- రూ.10 లక్షల ఉపాధి హామీ నిధులతో భవన నిర్మాణం



దేవరుప్పుల, విశా భారతి: దేవరుప్పుల మండలం కామారెడ్డిగూడెం గ్రామంలో మహిళా సంఘాల సమావేశాల నిర్వహణ కోసం మంజూరైన మహిళా భవన్ నిర్మాణానికి గ్రామ సర్పంచ్ చింత రవి శంకుస్థాపన చేశారు.వీబీజీ రామ్‌జీ ఉపాధి హామీ పథకం నిధుల నుంచి భవన నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు కావడంతో పనులకు శ్రీకారం చుట్టారు. ఈ భవనం మహిళా సంఘాల సమావేశాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ మండల ఏఈ సవ్వ, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ రిజ్వాన్ సిరాజ్, వార్డు సభ్యులు ఎల్లబోయిన గిరి యాదవ్, చింత లక్ష్మయ్య, మరాఠీ కొండయ్య, చింత శ్రీను, బిల్లా యాదవరెడ్డి, మరాఠీ మల్లేష్, మొలుగూరి యాకయ్య, బెజటి సోమయ్య, దుద్దుల భాస్కర్, ఇదునూరి శేఖర్ రెడ్డి, చింత యాదగిరి, మొలుగూరి మొగులయ్య, పంగ నర్సయ్య, బజ్జూరి భిక్షపతి, చింత యాకస్వామి, ఉపేందర్, శేఖర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

13వ వార్డు కాంగ్రెస్ అధ్యక్షుడిగా చెవగొని వెంకటేశ్ గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక



చౌటుప్పల్,విశాల భారతి: కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా రాంనగర్ 13వ వార్డులో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని గట్టు శ్రీరామ్ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో 13వ వార్డు కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా చెవగొని వెంకటేశ్ గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ అధ్యక్షులు మొగుదాల రమేష్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, వార్డు కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వార్డు అధ్యక్షుడు చెవగొని వెంకటేశ్ గౌడ్ మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో కీలక బాధ్యత అప్పగించిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, వార్డు సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. వార్డులో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. పార్టీ నాయకులు మాట్లాడుతూ, వార్డుల వారీగా కమిటీలను ఏర్పాటు చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి చేరేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు ఇన్‌చార్జి ఇప్ప వెంకటేష్, 12వ వార్డు కౌన్సిలర్ పాక చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వర్గాల కుమార్ గౌడ్, బండమీది మల్లేష్, ఎర్ర లింగస్వామి, ఎండీ వాహిదీన్, తోర్పునూరి నరసింహ గౌడ్, మొగుదాల రాములు గౌడ్, బొమ్మిరెడ్డి సంజీవరెడ్డి, తూర్పు నూరి రవి గౌడ్, కోడి కృష్ణ, నేత బొల్లోజు విశ్వరూప చారి, సంగిశెట్టి రమేష్ నేత, తూర్పునూరి సాయిల్ గౌడ్, గయ్యని జంగయ్య, వర్గాల జయరాం గౌడ్, మొగుదాల రాకేష్ గౌడ్, కళ్లెం నాగరాజు గౌడ్, చెవగొని గణేష్ గౌడ్, కరెంటురోజు శ్రీకాంత్, చెవగొని శ్రావణ్ గౌడ్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరాగాంధీ 109వ జయంతి వేడుకలు



వాజేడు: నవంబర్ 19 విశాల భారతి: ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో భారతదేశ మాజీ ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరాగాంధీ 109వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. వాజేడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాకర్లపూడి విక్రాంత్ బాబు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఇందిరాగాంధీ సేవలను స్మరించుకున్నారు.దేశ అభివృద్ధికి,ప్రజా సంక్షేమానికి ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని నాయకులు కొనియాడారు.కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ చెన్నం ఎల్లయ్య సొసైటీ ఉపాధ్యక్షులు వత్సవాయి జగన్నాధరాజు, నాగారం ఉపసర్పంచ్ మందపాటి సుబ్బారాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాట్ల వాసు బాబు, తల్లడి ఆదినారాయణ, కాకర్లపూడి కళ్యాణ ఎస్.కె ఖాజావలి, ఎస్కే షాబీర్ పాష అనుముల సంజీవ గుద్దేటి వెంకటేశ్వర్లు, చెన్నం మోహన్ రావు చెన్నం రామ్మూర్తి, దాసరి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్లు,కూడు, గూడు కల్పించిన నేత ఇందిరా గాంధీ

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



సంస్థాన్ నారాయణపూర్,విశాల భారతి: నారాయణపూర్ మండల కేంద్రంలో మాజీ ప్రధానమంత్రి, భారతరత్న, ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరా గాంధీ 109వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పాల్గొని ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజల కోసం ఇందిరా గాంధీ _గరీబీ హటావో_ నినాదాన్ని ఇచ్చారని, నాటి నుండి నేటి వరకు ఇందిరా గాంధీ స్ఫూర్తితోనే పేదరిక నిర్మూలన విషయంలో ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని కొనియాడారు. ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలను గుర్తుచేస్తూ బ్యాంకుల జాతీయీకరణ, పేదలకు భూ పంపిణీ, గ్రీన్ రెవల్యూషన్‌కు ప్రోత్సాహం, 20 సూత్రాల కార్యక్రమం ద్వారా పేదలకు ఇళ్లు, కూడు, గూడు కల్పించిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు. దేశ సమగ్రత, భద్రత కోసం ఆమె తీసుకున్న ధైర్యమైన నిర్ణయాలు భారతదేశాన్ని ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా నిలిపాయన్నారు. ఇందిరా గాంధీ కుటుంబం దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిందని గుర్తు చేశారు. ఆమె ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి అని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పేదల సంక్షేమం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం మండలానికి చెందిన ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్త లు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

బట్టు అంజన్న నగర్‌లో సీపీఎంకు పెరుగుతున్న ఆదరణ



- 24వ వార్డులో భారీగా పార్టీలో చేరికలు
- ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధం
- బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై సీపీఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ విమర్శలు

మహబూబాబాద్ జిల్లా
విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్

పట్టణంలోని 24వ వార్డు బట్టు అంజన్న నగర్‌లో సీపీఎం పార్టీకి ప్రజల మద్దతు పెరుగుతోంది. ప్రజా సమస్యలపై పార్టీ నిర్వహిస్తున్న పోరాటాలకు ఆకర్షితులై బట్టు అంజన్న నగర్ ప్రాంతానికి చెందిన పలువురు ప్రజలు సీపీఎంలో చేరారు. సీపీఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్, పార్టీ నిర్మాణ బాధ్యులు సురుపు సోమయ్య, పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్ ఆధ్వర్యంలో ఈ చేరికల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సాధుల శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని విస్మరించి పాలన సాగిస్తున్నాయని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చినప్పటికీ వాటి అమలులో ప్రభుత్వాలు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాయని ఆరోపించారు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో సామాన్య కుటుంబాలు ఆర్థికంగా కుదేలవుతున్నాయని, నిరుద్యోగం, కార్మికుల సమస్యలు, రైతుల కష్టాలు, పేదలకు నివాస స్థలాల కొరత వంటి సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని అన్నారు. ప్రజల ఓట్లతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు ప్రజల సమస్యలను పట్టించుకోకపోతే ప్రశ్నించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పేదలు, కార్మికులు, రైతుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ, సామాజిక న్యాయం కోసం ఉద్యమిస్తున్న పార్టీ సీపీఎం అని తెలిపారు. ప్రజల కష్టాల్లో అండగా నిలవడం, హక్కుల సాధన కోసం పోరాడటమే కమ్యూనిస్టు ఉద్యమం యొక్క ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. బట్టు అంజన్న నగర్‌లో పెద్ద సంఖ్యలో ప్రజలు పార్టీలో చేరడం పార్టీ బలోపేతానికి సంకేతమని అన్నారు. కొత్తగా చేరిన కార్యకర్తలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరిగే పోరాటాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. 24వ వార్డులో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, ఇళ్ల స్థలాలు తదితర మౌలిక సదుపాయాల సమస్యలపై ప్రజలను సమీకరించి రానున్న రోజుల్లో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని వెల్లడించారు. ఎర్రజెండా శ్రమజీవుల ఆత్మగౌరవానికి ప్రతీక అని, పేదల హక్కుల సాధనకు పోరాట ఆయుధమని, సమానత్వ సమాజ నిర్మాణానికి దిక్సూచిగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు.

సీపీఎంలో చేరిన వారు:

సట్టా యాకయ్య, బియిని ఉప్పలయ్య, జల్లి ప్రశాంత్, చుక్క వినయ్, జాగటి సూరయ్య, పోతుగంటి వీరేందర్, గణపరావు చంద్రశేఖర్, దేరంగుల సురేష్, బుర్ర అశోక్, జెర్రిపోతుల యాకయ్య, భూక్య బాలు, సపవట్ బిక్ష, నాగుల స్వరూప, సిరసవాడ మహేందర్, సపవట్ సుమన్, చొప్పరపు శారద, బోయిని సతీష్, కాసర్ల వెంకన్న, పున్నేపూర్తి సోమయ్య, వరుస లక్ష్మి, బానోతు సదర్ లాల్, బానోతు వీరన్న, బానోతు మోతిలాల్, బైస మధు, జంపాల లింగరాజు, లాకావత్ మంగ్య తదితరులు పార్టీలో చేరారు. కార్యక్రమంలో 24వ వార్డు ఇంచార్జి భూక్యా రాజేష్ పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల ఆరోగ్యానికి భరోసా ఏది?

- నాసిరకం భోజనం.. అపరిశుభ్ర వాతావరణంపై బీఎస్పీ బహిరంగ నిలదీత
- పేద విద్యార్థుల కడుపు నింపలేని సంక్షేమ పాలన ఎందుకు?
- హాస్టళ్లలో తనిఖీలు చేపట్టి నిర్లక్ష్య అధికారులపై చర్యలు తీసుకోవాలి – విజయ్ కాంత్

మహబూబాబాద్ జిల్లా
విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.

పేద విద్యార్థుల చదువుకు అండగా నిలవాల్సిన సంక్షేమ హాస్టళ్లలో కనీస వసతులు, నాణ్యమైన భోజనం అందకపోతే ఇక ఆ సంక్షేమం ఎవరి కోసం? విద్యార్థులకు పౌష్టికాహారం అందించాల్సిన వ్యవస్థలో నిర్లక్ష్యం చోటుచేసుకుంటే వారి ఆరోగ్యాన్ని పణంగా పెట్టినట్లేనని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) జిల్లా అధ్యక్షుడు ఎల్. విజయ్ కాంత్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సంక్షేమ హాస్టళ్లలో ఆహార నాణ్యత, తాగునీరు, పారిశుద్ధ్యంపై వస్తున్న ఫిర్యాదులు అధికారుల పనితీరుకు అద్దం పడుతున్నాయని విమర్శించారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ గురుకులాల్లో విద్యార్థులకు అందించే భోజనంపై పర్యవేక్షణ కొరవడితే పేద విద్యార్థుల ఆరోగ్యం ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అన్నంలో పురుగులు, నాణ్యత లేని కూరగాయలు, అపరిశుభ్రమైన వంటశాలలు, సురక్షితం కాని తాగునీరు వంటి సమస్యలు ఎదురైతే సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. విద్యార్థుల సంక్షేమం కోసం కేటాయిస్తున్న నిధులు ఎక్కడ ఖర్చవుతున్నాయి? ప్రభుత్వ మెనూ కాగితాలకే పరిమితమవుతోందా? కాంట్రాక్టర్లు, వార్డెన్లు, పర్యవేక్షణ అధికారులు బాధ్యతలను విస్మరిస్తున్నారా? అన్న అంశాలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

సంక్షేమం పేరుతో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు

పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఎన్నో కష్టాలను అధిగమించి చదువుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వ హాస్టళ్లలో ఉంటున్నారని, అలాంటి పిల్లలకు నాణ్యమైన భోజనం కూడా అందించలేకపోతే సంక్షేమ పథకాల గొప్పతనం ఏమిటని విజయ్ కాంత్ నిలదీశారు. విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేసి చేతులు దులుపుకోవడం సంక్షేమం కాదని, వారి ఆరోగ్య భద్రత, పౌష్టికాహారం, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడమే నిజమైన బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థుల జీవితాలతో ముడిపడిన అంశంలో నిర్లక్ష్యం చూపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

కలెక్టర్ క్షేత్రస్థాయిలో రంగంలోకి దిగాలి

సంక్షేమ హాస్టళ్ల సమస్యలపై బీఎస్పీ చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా నవంబర్ 19న జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, భోజన నాణ్యతను ప్రత్యక్షంగా పరిశీలించాలని, వంట సరుకులు, కూరగాయల సరఫరాలో నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తాగునీటిని పరీక్షించి సురక్షిత నీరు అందించడంతో పాటు వంటశాలలు, భోజనశాలలు, మరుగుదొడ్లు, హాస్టల్ పరిసరాల్లో పారిశుద్ధ్యాన్ని కట్టుదిట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఫుడ్ సేఫ్టీ అధికారులతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించే కాంట్రాక్టర్లు, విధుల్లో నిర్లక్ష్యం వహించే వార్డెన్లు, సంబంధిత అధికారులపై విచారణ జరిపి బాధ్యత నిర్ధారించాలని సూచించారు. విద్యార్థులు తమ సమస్యలను నేరుగా ఉన్నతాధికారులకు తెలియజేసే ఫిర్యాదుల వ్యవస్థను ఏర్పాటు చేయాలని, ప్రతి నెలా అధికారులు హాస్టళ్లను సందర్శించి తనిఖీ నివేదికలు సమర్పించేలా పర్యవేక్షణ చేపట్టాలని కోరారు. ప్రకటనలతో కాదు.. క్షేత్రస్థాయి చర్యలతో సంక్షేమం నిరూపించాలి.




ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



దేవరుప్పుల విశాల భారతి: భారత తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలను దేవరుప్పుల మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దావేరా అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆమె తీసుకున్న నిర్ణయాలు దేశ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాయని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఆశయ సాధన కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్య సజ్జన్ నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇనుముల నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి మేడ విద్యాసాగర్, మహిళా అధ్యక్షురాలు సావిత్రి, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్, ఉప సర్పంచ్ పులి పంపుల భాస్కర్, రెడ్డి రాజుల రమేష్, బోసగిరి యాకయ్య, రామచంద్ర నాయక్, దొపాటి నరసయ్య, తోటకూరి రమేష్, ఓరికల రతన్, గడ్డం పరంధాములు, సుజాత రెడ్డి, బుర్ర ప్రభాకర్, కడబోయిన సోమయ్య, చింత ఉపేందర్, జిలకర కిషన్, రెడ్డి రాజుల ఎల్లప్ప తదితర కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 109వ జయంతి వేడుక

- ఇందిరా గాంధీ ఆశయాలకు కట్టుబడి ఉంటాం
- రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా పనిచేయాలి



చౌటుప్పల్,విశాల భారతి: పట్టణ కేంద్రంలోని రాజీవ్ స్మారక భవన్ లో రాజీవ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి, భారతరత్న, ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరా గాంధీ 109వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ & చౌటుప్పల్ మండలం మరియు నారాయణపురం మండలం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆకుల ఇంద్రసేనారెడ్డి ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గరీబ్ హటావో నినాదంతో దేశంలోని పేదలకు భూములు పంచి, ఇల్లు కట్టించి కూడు, గూడు కల్పించిన ఘనత ఇందిరా గాంధీ గారిదేనని కొనియాడారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ తీసుకొచ్చిన సాంకేతిక సంస్కరణలతో భారతదేశం ప్రపంచ దేశాలలో అగ్రగామిగా నిలిచిందన్నారు. ఇందిరా గాంధీ ఆశయాలకు కట్టుబడి రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండి. ఖయ్యూం రాజీవ్ స్మారక ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి, బోయ దేవేందర్ చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నల్ల నరసింహ రాజీవ్ స్మారక ట్రస్ట్ ఆర్గనైజర్, తూర్పునూరి శ్రీకాంత్ నల్గొండ జిల్లా యూత్ కాంగ్రెస్ యువజన ఉపాధ్యక్షులు, తీగుళ్ల చంద్రయ్య చిన్న కొండూరు సర్పంచ్, నందగిరి భీమయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాచకొండ భార్గవ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఎండి ఎజాజ్ పాషా మాజీ సాధికార చైర్మన్, కంచర్ల జంగయ్య ఐఎన్టియుసి బ్లాక్ అధ్యక్షులు, కళ్లెం దయాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాదాని గోపాల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహమ్మద్ చాంద్ పాషా ఐఎన్టియుసి చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి, బండిమీద వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఊదరి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆవుల రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు, నిమ్మల ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కడెం లింగస్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

జిల్లా స్థాయిలో సత్తా చాటిన సింగరాజుపల్లి విద్యార్థులు

- రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

దేవరుప్పుల విశాల భారతి: జనగామ జిల్లా స్థాయిలో నిర్వహించిన జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ (ఎన్‌సీఎస్‌సీ) సైన్స్ కార్యక్రమంలో దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. పాఠశాలకు చెందిన జోగు సాత్విక, వారాల వైష్ణవి ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులు పాత వార్తాపత్రికలు, మెంతులను ఉపయోగించి పర్యావరణహిత మొక్కల కుండీలను తయారు చేసి అందరి ప్రశంసలు పొందారు.జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులతో పాటు గైడ్ టీచర్ నిరంజనిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుచిత్ర ఆనంద్, ఉపాధ్యాయులు ప్రవీణ, శారద, శ్రీదేవి, సునీత, ఎల్లయ్య, రంజిత్ అభినందించారు. రాష్ట్రస్థాయిలోనూ ప్రతిభ చాటి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

నీటిని కాపాడుకుందాం గ్రామాన్ని రక్షించుకుందాం

- సర్పంచ్ కొలిశేట్టి రాంబాయమ్మ బుచ్చిపాపయ్య

మునగాల, విశాల భారతి: ' ప్రతి చుక్క నీరు విలువైనదని, నీటిని కాపాడుకోవడం ద్వారానే గ్రామాన్ని రక్షించుకోగలమని సర్పంచ్ కొలిశేట్టి రాంబాయమ్మ బుచ్చిపాపయ్య అన్నారు.మండల పరిధిలో తాడ్వాయి గ్రామంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా నీటి సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన నీటి కంటలను(ఫారంపండ్)ను ఒక్కరికి 80,000 చొప్పున కొల ఉపేందర్ రావు, నెమ్మది కనకయ్య లకు మంజూరై పనులకు సర్పంచ్ కొలి

సిరిమల్లె కాలనీలో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

- రహదారి సమస్యకు పరిష్కారం.. హర్షం వ్యక్తం చేసిన కాలనీవాసులు



రాజేంద్రనగర్, విశాల భారతి : రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత నిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ సహకారంతో, మాజీ కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో కిస్మత్‌పూర్ డివిజన్ 122 పరిధిలోని సిరిమల్లె కాలనీలో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. కాలనీలో సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో స్థానికులు ఎన్నో రోజులుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో రహదారిపై నీరు నిలవడం, గుంతల కారణంగా వాహనదారులు, పాదచారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ సమస్యను స్థానికులు పలుమార్లు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లగా, వారి విజ్ఞప్తికి స్పందించిన ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ సహకారంతో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే కాలనీవాసులకు రాకపోకలు సులభతరం కావడంతో పాటు రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. కాలనీలో అభివృద్ధి పనులకు సహకరించిన ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్‌కు, పనుల ప్రారంభానికి కృషి చేసిన మాజీ కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్ గౌడ్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులను గోకరి సురేష్ గౌడ్, జీహెచ్ఎంసీ ఏఈ నరసింహమూర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్ రెడ్డి పరిశీలించి పనుల వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

దళితుల ఎక్సాల్ పట్టా భూముల స్వాధీనంపై ప్రభుత్వ తీరును ఖండించిన ఈటల రాజేందర్

- బాధితులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటాం..
- భూములకు పరిహారం చెల్లించాలి : ఎంపీ డిమాండ్



విశాల భారతి, ఎల్‌బీనగర్: హయత్‌నగర్ పరిధిలోని సర్వే నంబర్ 255లో వందల సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న దళితుల ఎక్సాల్ పట్టా భూములను తెలంగాణ హౌసింగ్ బోర్డుకు కేటాయించి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడాన్ని మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ తీవ్రంగా ఖండించారు. బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీ ఈటల రాజేందర్ బాధితులతో కలిసి వివాదాస్పద భూములను సందర్శించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు గతంలో కేటాయించిన అసైన్డ్, ఎక్సాల్ పట్టా భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటున్నప్పుడు ప్రైవేటు భూములకు చెల్లిస్తున్నట్లుగానే తగిన నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్లుగా భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పేదలకు పూర్తిస్థాయిలో పట్టాలు మంజూరు చేయాలని, అది సాధ్యం కాని పక్షంలో కనీసం సగం భూమినైనా బాధితుల పేర్లపై రిజిస్ట్రేషన్ చేయాలని కోరారు. పోలీసు బందోబస్తు మధ్య ప్రీకాస్ట్ గోడల నిర్మాణం చేపట్టడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పేదలు, దళితుల జీవనాధారమైన భూములను బలవంతంగా స్వాధీనం చేసుకుంటే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. హైదరాబాద్‌లో వందల కోట్ల విలువైన భూముల విక్రయాలకు తాము అడ్డుపడటం లేదని, కానీ పేదల జీవనాధారమైన భూములను లాక్కోవడాన్ని మాత్రం సహించబోమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి స్పష్టం చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు వారి పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తామని ఈటల రాజేందర్ భరోసా ఇచ్చారు. పేదల హక్కులను కాపాడటం, వారికి న్యాయం జరిగేలా చూడటం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్, ఎల్బీనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ సామ రంగారెడ్డి, ఉమ్మడి మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు గంగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


పోలు అరుణారెడ్డికి ఘన సన్మానం

- ఏపీ వైఎస్సార్‌సీపీ ఐటీ విభాగం సంయుక్త కార్యదర్శిగా నియామకం
- రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేస్తా: పోలు అరుణారెడ్డి



కూకట్‌పల్లి విశాల భారతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐటీ విభాగం సంయుక్త కార్యదర్శిగా ఎన్నికైన పోలు అరుణారెడ్డికి కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ 9వ ఫేజ్‌లోని ఆమె కార్యాలయంలో మిత్రులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్య ఉదయం తెలుగు దినపత్రిక తెలంగాణ ఎడిటర్ బాషా, సురేష్, లక్ష్మీరెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొని పోలు అరుణారెడ్డిని శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ఐటీ విభాగంలో కీలక బాధ్యతలు చేపట్టిన పోలు అరుణారెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి తన వంతు కృషి చేస్తూ క్రియాశీలకంగా వ్యవహరించాలని ఆకాంక్షించారు. అనంతరం పోలు అరుణారెడ్డి మాట్లాడుతూ తనకు వైఎస్సార్‌సీపీ ఐటీ విభాగం సంయుక్త కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి, పార్టీ ముఖ్య నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతగా పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనను ఘనంగా సన్మానించి అభినందించిన మిత్రులకు, సామాజిక మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

కాంగ్రెస్ సేవాదళ్ మీడియా చైర్మన్‌గా చాకలి శైలేందర్



కూకట్ పల్లి విశాల భారతి: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ మీడియా చైర్మన్‌గా పార్టీ సీనియర్ నేత చాకలి శైలేందర్ నియమితులయ్యారు. ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని ఆల్ ఇండియా కాంగ్రెస్ సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్ శ్రీనివాస్ బి.వి. గురువారం ఒక అధికారిక ప్రకటనలో వెల్లడించారు. తెలంగాణలో పార్టీ సంస్థాగత వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు, క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ బలోపేతానికి శైలేందర్ అందిస్తున్న నిరంతర సేవలను శ్రీనివాస్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రశంసించారు. హైదరాబాద్‌కు చెందిన చాకలి శైలేందర్, ఇండియన్ యూత్ కాంగ్రెస్ (IYC) ద్వారా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి. అంచెలంచెలుగా ఎదుగుతూ పార్టీలో పలు కీలక పదవులను చేపట్టారని. గతంలో రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్‌లో చురుకైన పాత్ర పోషించడమే కాకుండా, రాహుల్ గాంధీ చేపట్టిన చారిత్రాత్మక 'భారత్ జోడో యాత్ర'లోనూ ఆయన క్రియాశీలకంగా వ్యవహరించారు. అంతేకాకుండా, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కీలక బాధ్యతలు నిర్వర్తించి, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడంలో తనవంతు ముఖ్య భూమిక పోషించారని. పార్టీ కోసం శైలేందర్ చేసిన కృషికి గుర్తింపుగా ఈ కీలక బాధ్యతలను అప్పగించినట్లు శ్రీనివాస్ పేర్కొన్నారు.

ప్రతి కుటుంబానికి జీవిత బీమా భరోసా

- ఇందిరమ్మ పథకం అమలుకు 44 మంది ప్రత్యేక అధికారులు
- జిల్లాలో పథకం అమలుకు యంత్రాంగం సన్నద్ధం
- అర్హులందరికీ ప్రయోజనం అందేలా పకడ్బందీ చర్యలు
- దరఖాస్తుల స్వీకరణ ఆన్‌లైన్‌లోనే
- శిబిరాల నిర్వహణపై కలెక్టర్ స్నేహ శబరిష్ దిశానిర్దేశం

మహబూబాబాద్ జిల్లా
విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్



ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు మహబూబాబాద్ జిల్లా యంత్రాంగం కార్యాచరణ సిద్ధం చేస్తోంది. జిల్లాలో పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసి అర్హులైన కుటుంబాలకు ప్రయోజనం అందించేందుకు 44 మంది ప్రత్యేక అధికారులను నియమించినట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ వెల్లడించారు. పథకం అమలు, గ్రామస్థాయిలో శిబిరాల ఏర్పాటు, దరఖాస్తుల స్వీకరణ, అధికారుల బాధ్యతలపై మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, వివిధ శాఖల అధికారులతో కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కలెక్టర్ సమీక్షించారు. ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు సంబంధిత అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు.

ఆన్‌లైన్‌లోనే దరఖాస్తుల స్వీకరణ.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దరఖాస్తుల ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్‌లోనే కొనసాగుతుందని, ముందుగా నింపిన దరఖాస్తులు ఉండవని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామాల్లో శిబిరాలను దశలవారీగా నిర్వహించాలని, దరఖాస్తుల నమోదు విషయంలో తొందరపాటు కాకుండా పూర్తి వివరాలతో ప్రక్రియ చేపట్టాలని సూచించారు. తొలిదశలో రవాణా, ఇంటర్నెట్ సదుపాయాలు మెరుగ్గా ఉన్న గ్రామ పంచాయతీలలో శిబిరాల నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.

డేటా నమోదుపై ప్రత్యేక దృష్టి.

ప్రభుత్వం అందించే నూతన ఫార్మాట్ ప్రకారం వెబ్ అప్లికేషన్‌లో వివరాలను నమోదు చేయాలని, డేటా ఎంట్రీ కోసం ప్రత్యేక రిజిస్టర్ నిర్వహించాలని అధికారులకు సూచించారు. అవసరమైన సాంకేతిక సహకారం కోసం మీ సేవా కేంద్రాల ఆపరేటర్ల సేవలను వినియోగించుకోవచ్చన్నారు. ప్రస్తుత దశలో వివరాల నమోదు మాత్రమే చేపట్టాలని, పత్రాల స్కానింగ్, రసీదుల జనరేషన్ అవసరం లేదని తెలిపారు. నాన్ FSC రేషన్ కార్డుదారుల వివరాలను తదుపరి దశలో పరిగణనలోకి తీసుకుంటామని వెల్లడించారు. వెబ్ అప్లికేషన్‌లో స్వల్ప మార్పులు చేపడుతున్నామని, మొబైల్ అప్లికేషన్ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, త్వరలో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు.

శిబిరాల వద్ద ప్రజలకు సౌకర్యాలు కల్పించాలి.

ప్రజలు దరఖాస్తు చేసుకునేందుకు ఏర్పాటు చేసే శిబిరాల వద్ద తాగునీరు, కుర్చీలు, ఇతర అవసరమైన సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పథకం అమలుకు సమయం ఉన్నందున అర్హుల వివరాలను సమగ్రంగా సేకరించి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తుల ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. ప్రతి కుటుంబానికి భరోసా కల్పించే ఈ పథకం లక్ష్యం నెరవేరేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. పథకం అమలు పర్యవేక్షణకు నోడల్ అధికారి ఒకరు, అదనపు నోడల్ అధికారులు ముగ్గురు, 18 మండలాలకు జిల్లా స్థాయి అధికారులు, మండల, మున్సిపల్, గ్రామపంచాయతీ, వార్డు స్థాయిలో 23 మంది కోఆర్డినేటర్లను ప్రత్యేకంగా నియమించినట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), హౌసింగ్ పీడీ పురుషోత్తం, డీఆర్ఓ నాగలక్ష్మి, డీఆర్డీఓ మధుసూదన రాజు, సీపీఓ శ్రీనివాసరావు, డీఏఓ విజయచంద్ర, ఉద్యానవన శాఖ అధికారి జినుగు మరియన్న, పశువైద్య అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, డీపీఓ రేవంత్, జీఎం ఇండస్ట్రీస్ శ్రీమన్నారాయణ రెడ్డి, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ దేశీ రామ్ నాయక్, మైనింగ్ ఏడీ వెంకటరమణ, ఏడీఏ శ్రీనివాసరావు తదితర అధికారులు, మండలాల నుంచి ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు పాల్గొన్నారు.

పట్టభద్రుల చూపంతా బీఆర్ఎస్ వైపే..

- కేసీఆర్ నాయకత్వంలోనే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- మాజీ మంత్రి సత్యవతి రాథోడ్
- మహబూబాబాద్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం
- నిరుద్యోగ సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రం
- నడివాడలో సుస్మిత కుటుంబానికి పరామర్శ

మహబూబాబాద్ జిల్లా
విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్



వరంగల్-నల్గొండ-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల మద్దతు బీఆర్ఎస్ వైపే ఉందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సత్యవతి రాథోడ్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, కేసీఆర్ నాయకత్వంలోనే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగ్గా లభించాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం కేసీఆర్ ప్రభుత్వం లక్షలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు విద్యారంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 75 మహిళా డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. ప్రస్తుతం వివిధ ప్రాంతాల్లో పట్టభద్రులు బీఆర్ఎస్ పార్టీ పట్ల అభిమానాన్ని, ఆదరణను చాటుతున్నారని, రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.


నిరుద్యోగ సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రం.

యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యలు, ఉద్యోగ నియామకాల్లో ఉన్న ఇబ్బందుల పరిష్కారం కోరుతూ బీఆర్ఎస్ నాయకులు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీ మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, ఏనుగుల రాకేష్ రెడ్డి తదితరులు యువత సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి న్యాయం చేయాలని కోరారు.

నడివాడలో సుస్మిత కుటుంబానికి పరామర్శ

ఇటీవల నడివాడ గ్రామానికి చెందిన సుస్మిత మృతి చెందడంతో సత్యవతి రాథోడ్ బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆమె నివాసానికి వెళ్లి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయడంతో పాటు ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం తమ బాధ్యతని ఆమె అన్నారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీ మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, ఏనుగుల రాకేష్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ కుమారి బిందు అంగోత్ పాల్గొన్నారు.

ఎల్‌బీనగర్‌లో లక్ష తులసి కుండీల పంపిణీకి శ్రీకారం



- నియోజకవర్గాన్ని తులసివనంగా తీర్చిదిద్దడమే లక్ష్యం: జాగృతి ఛైర్మన్ భావన శ్రీనివాస్

విశాల భారతి, ఎల్‌బీనగర్ :

ఎల్‌బీనగర్ నియోజకవర్గాన్ని తులసివనంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో జాగృతి అభ్యుదయ సంఘం చేపట్టిన లక్ష తులసి, ఔషధ మొక్కల కుండీల పంపిణీ కార్యక్రమానికి కార్తీక క్షీరాబ్ధి ద్వాదశి సందర్భంగా శ్రీకారం చుట్టారు. సాహెబ్‌నగర్ ప్రభుత్వ పాఠశాల, వనస్థలిపురంలోని మొదటి ముద్ద, పద్మావతి కాలనీలోని వెంకటేశ్వర స్వామి దేవాలయం వేదికలుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త చౌదూరి నరసింహారావు, బీఎన్‌రెడ్డి డివిజన్ మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మొక్కల పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జాగృతి అభ్యుదయ సంఘం ఛైర్మన్ భావన శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎల్‌బీనగర్ నియోజకవర్గాన్ని తులసివనంగా మార్చాలనే బృహత్తర లక్ష్యంతో లక్ష తులసి, ఔషధ మొక్కల కుండీల పంపిణీ కార్యక్రమాన్ని మహా యజ్ఞంలా చేపట్టినట్లు తెలిపారు. ప్రకృతిలో సహజంగా లభించే ఔషధ మొక్కలు పర్యావరణ పరిరక్షణకు, ఆరోగ్యకరమైన వాతావరణానికి దోహదపడతాయని పేర్కొన్నారు. మన సంస్కృతిలో మొక్కలను పూజించే సంప్రదాయం వెనుక శాస్త్రీయమైన ప్రయోజనాలు కూడా ఉన్నాయని వక్తలు వివరించారు. ముఖ్యంగా కార్తీక మాసంలో ఉసిరి చెట్టు ప్రాముఖ్యతను వివరిస్తూ ఔషధ మొక్కల పెంపకంపై ప్రజల్లో అవగాహన పెంచాలని పిలుపునిచ్చారు. రాజకీయ వ్యవస్థలో ఎన్నికల సమయంలో చోటుచేసుకుంటున్న అవినీతి, అక్రమాలకు స్వస్తి పలికి ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పారదర్శకమైన ఎన్నికలు జరగాలని భావన శ్రీనివాస్ ఆకాంక్షించారు. విలువైన ఓటును డబ్బుకు అమ్ముకునే ఓటర్లు, ఓట్లను కొనుగోలు చేసే నాయకుల ఆలోచనా విధానంలో మార్పు రావాలని అన్నారు. మొక్కల పెంపకంతో పాటు ప్రజల్లో నైతిక విలువలు, ప్రజాస్వామ్య స్పృహ పెంపొందించడమే రైట్ ఓట్ ఛాలెంజ్ ఉద్యమం లక్ష్యమని తెలిపారు. ఇప్పటివరకు సుమారు 5 వేల మొక్కలను పంపిణీ చేసినట్లు వెల్లడించారు. దాతల సహకారంతో ఖర్చుతో కూడుకున్నప్పటికీ తిరిగి వినియోగించుకునే కుండీల్లోనే మొక్కలను అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాహెబ్‌నగర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏవీ దినేష్, డాక్టర్ విజయ్, గోరక్షక్ ప్రముఖ్ యాదగిరిరావు, లయన్స్ క్లబ్, ఆర్యవైశ్య సంఘం, వివిధ కాలనీ సంక్షేమ సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సీహెచ్.వీఆర్‌కే మూర్తి, రవీందర్‌రెడ్డి, సునీల్ గుప్తా, రేణికుంట కళ్యాణ్, నాగేంద్ర, కృష్ణవేణి, వెంకటేశ్వర స్వామి ఆలయ ఛైర్మన్ చంద్రశేఖర్, దాతలు యాదా రామలింగేశ్వరరావు, బండి లక్ష్మణరావు, రేచింతల పావని, చేబ్రోలు శ్రీనివాసులు, జాగృతి ప్రతినిధులు శ్రీరంగనాథ్, శరత్ కుమార్, ఆనబత్తుల సత్యనారాయణ, పద్మజ యద్దనపూడి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి మేట్‌లకు శిక్షణ

- ఉపాధి పనుల నిర్వహణ, పర్యవేక్షణపై అవగాహన



విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ : గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (VGPP)లో భాగంగా గ్రామాల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులపై అవగాహన కల్పించడంతో పాటు జాబ్ కార్డులు కలిగిన కూలీలకు ఉపాధి పనులు కల్పించే లక్ష్యంతో గురువారం అబ్దుల్లాపూర్‌మెట్ మండల రైతు వేదికలో మేట్‌లకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (DRDO) శ్రీలత హాజరై పనుల నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఇబ్రహీంపట్నం క్లస్టర్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ (APD) శేషు, డిస్ట్రిక్ట్ టెక్నికల్ సెల్ (DTC) ప్రతినిధి శ్వేత ఆధ్వర్యంలో శిక్షణ కొనసాగింది. ఉదయం తరగతి గదిలో పనుల విధివిధానాలపై అవగాహన కల్పించగా, మధ్యాహ్నం మ్యాప్‌ల ద్వారా అభివృద్ధి పనుల ప్రణాళికను వివరించి, క్షేత్రస్థాయిలో పనుల కొలతలు, అమలు తీరును ప్రత్యక్షంగా చూపించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టడంతో పాటు ఉపాధి పనులు కోరుకునే కూలీలకు సక్రమంగా పనులు కల్పించడంలో మేట్‌లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని శిక్షణలో సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీఓ శ్రీవాణి, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, VBG RAM G సిబ్బంది ఈసీ ఏ. సుధాకర్, ఏపీఓ సుశీల, టీఏ పద్మ, ఫీల్డ్ అసిస్టెంట్లు, సీనియర్ మేట్‌లు పాల్గొన్నారు. ప్రతి గ్రామం నుంచి నలుగురి చొప్పున కొత్తగా నమోదైన మొత్తం 60 మంది మేట్‌లు ఉత్సాహంగా శిక్షణలో పాల్గొన్నారు.

పేదల బ్రతుకులలో వెలుగులు నింపడమే ప్రభుత్వ లక్ష్యం

- నందివనపర్తి లో నూతన పెన్షన్ల పంపిణీ
- గ్రామ పాలకవర్గం కలిసి పని చేస్తేనే గ్రామ అభివృద్ధి
- 5లక్షల జీవిత బీమా పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి
- యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు



విశాల భారతి ఇబ్రహీంపట్నం : పేదల జీవితాల్లో వెలుగులు నింపటమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని, పేదల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పనిచేస్తున్నారని మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు అన్నారు.యాచారం మండలం పరిధిలోని నందివనపర్తి గ్రామంలో గురువారం గ్రామసభ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు హాజరై గ్రామానికి మంజూరైన 41 పెన్షన్లు వికలాంగులు, వృద్ధులు, వితంతువులకు, ఒంటరి మహిళలకు నూతన పెన్షన్ల పత్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందేలా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని వందల కోట్ల నిధులతో అభివృద్ధి చేస్తున్నారని అమలుచేస్తున్న పథకాలు వారి గడపకు చేరినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని, తెలిపారు. పార్టీలకు అతీతంగా ఉంటేనే గ్రామ అభివృద్ధి సంపూర్ణంగా చేయవచ్చని గుర్తు చేశారు. గ్రామ అభివృద్ధి కుంటూ పడకుండా ఉండాలంటే గ్రామ సర్పంచ్ పాలకవర్గం కలిసి వస్తే ఎమ్మెల్యే తో మాట్లాడి నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేపట్ట వచ్చావని అన్నారు.5 లక్షల జీవిత భీమా పథకాన్ని ముఖ్యమంత్రి గురువారం ప్రారంభోస్తవం చేస్తున్నారు. కావున లబ్దిదారులు అందరూ దరఖాస్తు పెట్టుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాయికంటి విజయ్ కుమార్, ఉపసర్పంచ్ శ్రీశైలం, పంచాయతీ కార్యదర్శి ,వార్డ్ సభ్యులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామాశాఖ అధ్యక్షుడు నరై శ్రీశైలం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మూడేడ్ల వెంకట్ రెడ్డి ,ముచర్ల యాదగిరి ,తెలుగమళ్ళ రవి, తెలుగమళ్ళ నరేందర్,కొండాపురం శ్రీశైలం, యంజాల చంద్రకాంత్, గ్రామ ప్రజలు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదర్శ కిరణం పత్రిక వార్షికోత్సవానికి ఎంపీ ఈటెల రాజేందర్‌కు ఆహ్వానం

ముషీరాబాద్, విశాల భారతి: ఆదర్శ మ్యాట్రిమోనీ, ఆదర్శ కిరణం పత్రిక వార్షికోత్సవానికి రావలసిందిగా ఎంపీ ఈటెల రాజేందర్ ను ఆ పత్రిక సంపాదకులు వంగాల బాల్ రాజ్ గౌడ్ కోరారు. ఈ మేరకు గురువారం షామీర్‌పేట్ లోని ఎంపీ నివాసంలో ఈటెల రాజేందర్ ను కలిసి వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు. నవంబర్ 27న త్యాగరాయ గాన సభలో జరిగే కార్యక్రమానికి మధు యాష్కీ గౌడ్, కొండ దేవయ్య, జాజుల శ్రీనివాస్ గౌడ్, కందగట్ల స్వామి, పల్లె లక్ష్మణ్ గౌడ్, ఎన్ ఆర్ ఐ వేణు నక్షత్రం, గుడాల శ్రీధర్ తో పాటు కార్పొరేటర్స్ తదితరులు హాజరవుతున్నరని తెలిపారు. మ్యాట్రిమోనీ, ఆదర్శ కిర

కురవి పంచాయతీలో నిధుల లెక్కలు.. అంతా గోల్‌మాల్

- రూ.25 లక్షల ప్రజాధనం ఏమైంది.. లెక్క చెప్పేదెవరు?
- సంత, తైబజార్, పన్నుల వసూళ్లపై గందరగోళం
- ఇద్దరు కార్యదర్శుల హయాంలో ఆర్థిక లావాదేవీలపై అనుమానాలు
- ఆడిట్ అభ్యంతరాలు ఏమయ్యాయి?
- బదిలీలతో బాధ్యతల నుంచి తప్పించుకున్నారా?
- సమాచార హక్కు పత్రాలతో ప్రశ్నిస్తున్న సామాజిక కార్యకర్త.. ప్రజావాణిలో ఫిర్యాదు



కురవి విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.

పంచాయతీ ఖజానాకు చేరాల్సిన ప్రజాధనం ఎక్కడికి వెళ్లింది? గ్రామాభివృద్ధి పనుల పేరుతో ఖర్చు చేసిన నిధులకు లెక్కలున్నాయా? ప్రజల నుంచి పన్నులు వసూలు చేస్తున్న అధికారులు ఆ సొమ్ము వినియోగంపై జవాబుదారీగా ఉన్నారా? మహబూబాబాద్ జిల్లా కురవి మేజర్ గ్రామపంచాయతీ ఆర్థిక వ్యవహారాలపై ఇప్పుడు ఈ ప్రశ్నలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. 2022 నుంచి 2025 వరకు జరిగిన లావాదేవీల్లో సుమారు రూ.25 లక్షలకు పైగా నిధుల ఖర్చుపై అనుమానాలు వ్యక్తమవుతుండడం పంచాయతీ పాలన తీరును ప్రశ్నార్థకంగా మారుస్తోంది. పంచాయతీకి వివిధ మార్గాల్లో సమకూరిన ఆదాయం, అభివృద్ధి పనుల ఖర్చులు, ఆడిట్ వివరాలపై స్పష్టత లేకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సమాచార హక్కు చట్టం ద్వారా సేకరించిన వివరాలతో ఓ సామాజిక కార్యకర్త ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో ఈ వ్యవహారం అధికార యంత్రాంగం దృష్టికి వెళ్లింది. అయినా ప్రజాధనం లెక్కలపై సమగ్ర స్పష్టత రావాల్సి ఉంది.

ఆదాయ మార్గాలు ఎన్నో.. లెక్కలు మాత్రం ఎక్కడ?

కురవి మేజర్ గ్రామపంచాయతీకి ప్రతి సోమవారం నిర్వహించే పశువుల సంత, తైబజార్, ఇంటి పన్నులు, నల్లా పన్నులు, షాపుల అద్దెలు తదితర మార్గాల ద్వారా నిరంతరం ఆదాయం సమకూరుతుంది. ప్రజల నుంచి వసూలైన ప్రతి రూపాయి పంచాయతీ ఖాతాలో జమ కావాలి. ఆ సొమ్ము నిబంధనల ప్రకారం గ్రామాభివృద్ధికి వినియోగించాలి. కానీ వసూళ్లు ఎంత? ఖాతాలో జమ ఎంత? ఖర్చు ఎంత? మిగులు నిధులు ఎక్కడ? అన్న వివరాలపై స్పష్టత లేకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఆదాయ వనరులు ఉన్న పంచాయతీలో ఆర్థిక లెక్కలపై ప్రశ్నలు తలెత్తడం సాధారణ విషయం కాదు. వసూళ్ల రికార్డులు, బ్యాంకు లావాదేవీలను బహిర్గతం చేస్తేనే ఈ అనుమానాలకు తెరపడుతుంది.



రూ.25 లక్షల ఖర్చు.. పనులెక్కడ? ఆధారాలెక్కడ?

2022-2025 మధ్య గ్రామాభివృద్ధి పనుల పేరుతో జరిగిన ఖర్చుల్లో సుమారు రూ.25 లక్షలకు పైగా నిధుల వినియోగంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నిధులు ఏ పనులకు కేటాయించారు? ఏ పనులు చేపట్టారు? పనుల పూర్తికి సంబంధించిన ఆధారాలు ఏమిటి? చెల్లింపులు ఎవరి ఖాతాలకు వెళ్లాయి? బిల్లులు, వోచర్లు, కొలతల పుస్తకాలు సక్రమంగా ఉన్నాయా? అన్న అంశాలపై సమగ్ర పరిశీలన జరగాల్సి ఉంది. కాగితాల్లో ఖర్చులు చూపిస్తే సరిపోదు.. క్షేత్రస్థాయిలో పనులు జరిగినట్లు ఆధారాలు ఉండాలి. ప్రజాధనం వినియోగంపై అనుమానాలు వ్యక్తమవుతున్నప్పుడు వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత అధికారులదే.

ఆడిట్ అభ్యంతరాలు బుట్టదాఖలా అయ్యాయా?

పంచాయతీ ఆర్థిక లావాదేవీల్లో అవకతవకలు, నిబంధనల ఉల్లంఘనలు ఉంటే ఆడిట్ వాటిని గుర్తించి అభ్యంతరాలు నమోదు చేయాలి. మరి కురవి పంచాయతీకి సంబంధించి ఆడిట్ అభ్యంతరాల సంగతేంటి? అభ్యంతరాలు నమోదైతే వాటిని పరిష్కరించారా? ప్రభుత్వానికి నష్టం జరిగిందని తేలితే బాధ్యుల నుంచి నిధులు రికవరీ చేశారా? లేక ఆడిట్ నివేదికలు ఫైళ్లకే పరిమితమయ్యాయా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఆడిట్ అభ్యంతరాలపై చర్యలు తీసుకున్న వివరాలు ప్రజలకు అందుబాటులో ఉంచాల్సిన అవసరం ఉంది. ఆడిట్ రికార్డులు బయటపెడితేనే ఆర్థిక వ్యవహారాలపై వాస్తవాలు స్పష్టమవుతాయి.



ఇద్దరు కార్యదర్శులు.. బాధ్యత ఎవరిది?

2022 నుంచి 2025 వరకు పంచాయతీలో విధులు నిర్వహించిన ఇద్దరు కార్యదర్శుల కాలంలో జరిగిన ఆర్థిక లావాదేవీలను విడివిడిగా పరిశీలించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. బాధ్యతలు మారడం, బదిలీలు జరగడం వల్ల గత లావాదేవీలపై జవాబుదారీతనం తప్పించుకునే పరిస్థితి ఉండకూడదు. ఏ అధికారి కాలంలో ఎంత ఆదాయం వచ్చింది? ఎంత ఖర్చు చేశారు? ఏ చెల్లింపులకు అనుమతులు ఇచ్చారు? రికార్డుల నిర్వహణ ఎవరి బాధ్యత? అన్నది విచారణలో తేల్చాలి. నిధుల దుర్వినియోగం నిర్ధారణ అయితే బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ సొమ్మును తిరిగి రాబట్టాలి.

జీఎస్టీ చెల్లింపుల్లోనూ నిబంధనలు పాటించారా?

పంచాయతీ పనులు, కొనుగోళ్లు, కాంట్రాక్టు చెల్లింపుల విషయంలో వర్తించే జీఎస్టీ, ఇతర పన్నుల నిబంధనలు పాటించారా? ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు సక్రమంగా చెల్లించారా? పన్నుల చెల్లింపులకు సంబంధించిన ఆధారాలు ఉన్నాయా? అనే అంశాలపైనా విచారణ జరగాలని కోరుతున్నారు. ఆర్థిక లావాదేవీలను కేవలం బిల్లులకే పరిమితం చేయకుండా సంబంధిత పన్నుల చెల్లింపులు, బ్యాంకు రికార్డులతో సరిపోల్చి పరిశీలించాల్సిన అవసరం ఉందని అంటున్నారు.

ప్రజావాణిలో ఫిర్యాదు.. కలెక్టర్ ఇప్పటికైనా స్పందిస్తారా?

పంచాయతీ ఆర్థిక లెక్కలపై అనుమానాలు వ్యక్తమవుతున్నా సంబంధిత రికార్డులను సమగ్రంగా పరిశీలించి ప్రజలకు వివరించాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై ఉంది. ప్రజావాణిలో ఫిర్యాదు అందిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారులు దీనిని సాధారణ ఫిర్యాదుగా కాకుండా ప్రజాధనానికి సంబంధించిన అంశంగా పరిగణించి విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. బ్యాంకు స్టేట్‌మెంట్లు, క్యాష్‌బుక్‌లు, లెడ్జర్లు, సంత-తైబజార్ వసూళ్ల వివరాలు, అభివృద్ధి పనుల బిల్లులు, వోచర్లు, ఆడిట్ నివేదికలన్నింటినీ పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు.

ప్రజాధననికి లెక్క చెప్పాల్సిందే!

ప్రజలు చెల్లించిన పన్నులు, ప్రభుత్వ నిధులు ఎవరి వ్యక్తిగత ఆస్తి కాదు. వాటి వినియోగంలో నిర్లక్ష్యం, అక్రమాలు చోటుచేసుకుంటే ప్రజలకు సమాధానం చెప్పాల్సిందే. ఆరోపణలు నిజమైతే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.. నిజం కాకపోతే పూర్తి రికార్డులతో అనుమానాలను నివృత్తి చేయాలి. రూ.25 లక్షల నిధుల వినియోగంపై వ్యక్తమవుతున్న ప్రశ్నలకు పంచాయతీ అధికారులు, జిల్లా యంత్రాంగం సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. కురవి పంచాయతీ లెక్కలు బయటపడతాయా? ప్రజాధనం వ్యవహారంలో విచారణ ముందుకు సాగుతుందా? లేక ఈ ప్రశ్నలు కూడా అధికారుల ఫైళ్లలోనే సమాధానం లేకుండా మిగిలిపోతాయా? అన్నది వేచి చూడాల్సిందే.

ఇందిరాగాంధీ స్ఫూర్తితో ప్రజాప్రభుత్వ పాలన

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి
- మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హన్మంత్ రెడ్డి
- ఆరుట్లలో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



విశాల భారతి ఇబ్రహీంపట్నం : భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రజాప్రభుత్వం పాలన నడుస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హన్మంత్ రెడ్డి అన్నారు. గురువారం ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆరుట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకం బాలరాజు ఆధ్వర్యంలో ఆరుట్ల గ్రామంలోని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లడుతూ దేశ సమగ్రత, సమైక్యత, అభివృద్ధి కోసం ఇందిరాగాంధీ విశేష కృషి చేశారని కొనియాడారు. ఆమె హయాంలో నిర్మించిన ప్రాజెక్టులు, కాలువల వ్యవస్థతో వ్యవసాయ రంగం అభివృద్ధి చెందిందన్నారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని అమలు చేయడం పేద, మధ్యతర గతి కుటుంబాలకు ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు. పేదలకు సొంత ఇళ్లు కల్పించడం, మహిళలకు ఆర్థిక స్వావలంబన అందించడం, బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలు చేర్చడం వంటి లక్ష్యాలతో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ పేరుతో పలు పథకాలు ఆమె ఆశయాలకు ప్రతిరూపంగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి బైరిక రమాకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్లు చీమల జంగయ్య యాదవ్ అనంగల్ల యాదయ్య ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి సలాం యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి వార్డు మెంబర్లు ఎండి ఇమ్రాన్ అనంగల్ల జగన్నాదం కాంగ్రెస్ పార్టీ నాయకులు కావలి బుగ్గరాములు గుడిమల్ల చంద్రయ్య మార సురేష్ మానిపాటి వెంకటేష్ ఎన్నిదుల సురేష్ దాసరమోని రమేష్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నర్సింహా గౌడ్ బుట్టి కృష్ణ కంబాలపల్లి బుగ్గరాములు మార లక్ష్మణ్ కోరే బాబు ఆరుట్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగల పరమేష్ వస్పరి కుమార్ పాండాల శ్రీనివాస్ ఊదరి నర్సింహా జిలమోని శ్రీనివాస్ తలారి కృష్ణ చిందం ఐలయ్య చెనమోని శంకర్ బుట్టి జంగయ్య ఆర్ల మల్లేష్ ఆమంచ జగన్ ఆడెపు మధు అంతటి కృష్ణ ఎండి అశ్రఫ్ లొంగారి భాస్కర్ ఎన్నిదుల మధు ఎండి గాలేబ్ మానిపాటి బుగ్గరాములు గుడ్డిమల్ల గిరిప్రసాద్ నూకం శేఖర్ దండ వెంకన్న మద్దెల బాలరాజు మారగోని రాములు ఎన్నిదుల యాదయ్య పంబాల రాజు గడ్డం సత్తయ్య ఆరుట్ల సోషల్ మీడియా ఇంచార్జి దూసరి రాజు సుంకరి దానయ్య తదితరులు పాల్గొన్నారు.


ఆంగ్ల నైపుణ్యాలతో మెరుగైన ఉద్యోగ అవకాశాలు



ముషీరాబాద్,విశాల భారతి: ఇంజనీరింగ్ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతోపాటు ఆంగ్ల భాషా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఉస్మానియా విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జీవన్ పాలడుగు సూచించారు. హైదరాబాద్ మలక్‌పేట లోని నవాబ్ షా ఆలేమ్ ఖాన్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం నిర్వహించిన ఆంగ్లంలో సమర్థవంతమైన సాంకేతిక నైపుణ్యాలు అనే అంశంపై ఉపన్యాసంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉన్నత ఉద్యోగాలు సాధించాలంటే ఆంగ్లంలో చదవడం, రాయడం, వినడం, మాట్లాడటంపై నిరంతర సాధన అవసరమన్నారు.అధికారిక లేఖలు, సాంకేతిక నివేదికలు, ప్రాజెక్టు ప్రతిపాదనలు రూపొందించడంలోనూ నైపుణ్యం సాధించాలని సూచించారు. సమయపాలన, ఏకాగ్రత, నిరంతర అభ్యాసంతో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుని మెరుగైన ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని తెలిపారు. అనంతరం విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. కళాశాల ప్రిన్సిపల్, ఆంగ్ల విభాగాధిపతి, పరీక్షల నియంత్రణ అధికారి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో లేని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎక్కడ?

- ఎంపీ కనిపించడం లేదంటూ చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సుర్వి యాదయ్య గౌడ్ ఫిర్యాదు



చౌటుప్పల్,విశాల భారతి: చౌటుప్పల్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి నియోజకవర్గంలో కనిపించడం లేదంటూ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సుర్వి యాదయ్య గౌడ్ ఫిర్యాదు చేశారు. అనంతరం స్థానికంగా ఉన్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ.. మునుగోడు నియోజకవర్గ ప్రజల ఓట్లతో ఎంపీగా గెలుపొందిన చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎన్నికల్లో గెలిచినప్పటి నుంచి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని విమర్శించారు. హైదరాబాద్, ఢిల్లీ రాజకీయాలకే పరిమితమవుతూ మునుగోడు ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. చౌటుప్పల్‌లో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభానికి నోచుకోకపోవడం, రాచకొండ సాగునీటి పథకం, శివన్నగూడెం ప్రాజెక్టు, దిండి లిఫ్ట్ ఇరిగేషన్ పనుల్లో జాప్యం, జాతీయ రహదారి పనులు నత్తనడకన సాగడం వంటి సమస్యలపై ఎంపీ చొరవ చూపాలని కోరారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిలిచిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించేలా సంబంధిత అధికారులతో మాట్లాడాలని డిమాండ్ చేశారు. ప్రజల ఓట్లతో గెలిచిన ఎంపీ ప్రజలకు జవాబుదారీగా ఉండాలని, మునుగోడు నియోజకవర్గానికి తరచూ వచ్చి ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకోవాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయించడంతో పాటు కేంద్ర ప్రభుత్వం నుంచి అధిక నిధులు తీసుకొచ్చి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని సుర్వి యాదయ్య గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర యువజన సంఘం నాయకుడు ఉప్పు కృష్ణ, బీఆర్ఎస్ మండల నాయకుడు బాతరాజు యాదగిరి, సుర్వి లింగస్వామి, శేఖర్ గౌడ్, పాలకూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రోలర్ స్కేటింగ్ పోటీలకు 28 మంది క్రీడాకారులు



- బెంగళూరులో డిసెంబర్ 5 నుంచి 15 వరకు 64వ జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు

ముషీరాబాద్, విశాల భారతి:

తెలంగాణ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 1న వనస్థలిపురంలో నిర్వహించిన పోటీల్లో రాష్ట్రం నుంచి మొత్తం 28 మంది క్రీడాకారులు జాతీయ స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలకు ఎంపికయ్యారు. 64వ జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు డిసెంబర్ 5 నుంచి 15వ తేదీ వరకు కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో జరగనున్నాయి. ఈ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరఫున వివిధ వయో విభాగాల్లో ఎంపికైన క్రీడాకారులు ప్రాతినిధ్యం వహించనున్నారు. బాలికల విభాగం అండర్ 8-11 సంవత్సరాలు అలా నైరా, మోడ్ మహాన్య, జైనబ్ ఫాతిమా, జువానిత్, ప్రియాంక, ధృతి, రామిశెట్టి, హయత్ అజర్, కేతిరెడ్డి దక్ష, పెద్ది రెడ్డి దివ్యాంశి, అలీజా అజర్, నజీరా రుహీన్స బ్ జూనియర్ బాలుర విభాగం అండర్ 12-14 సంవత్సరాలు అల్లా హృదయ్, పటేల్ ప్రీతక్, తేజ,మహమ్మద్ అబ్దుల్ ఖలీఖ్, మహమ్మద్ సర్ఫరాజ్, నోమాన్ బిన్ మహమ్మద్, ముజ్తబా మహమ్మద్ కలీమ్, సయ్యద్ అయానుద్దీన్, షేక్ మహమ్మద్ సైఫుల్లా, వీరంకి నిరాల్, ఆర్యన్ సాయి అనీష్ కుమార్, టైనీ టాట్స్ అండర్ 8 ఆరవ్ రెడ్డి, వేద రుత్వీర్.ధక్షిత్ రామ్ వి, నాగ ఆద్రిత్,హరీన్ చంద్ర, జి. తిరోష్ శామ్యూల్, కురపాటి శివాన్ష్ ఈ క్రీడాకారులకు కోచ్ అహ్మద్ ఖురేషి శిక్షణ అందిస్తున్నారు.వీరు జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించనున్న క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని క్రీడాభిమానులు ఆకాంక్షిస్తున్నారు. ఎంపికైన క్రీడాకారులకు పలువురు క్రీడా ప్రముఖులు అభినందనలు తెలిపారు.

నవంబర్ 24న ప్రారంభమయ్యే బుగ్గ జాతరకు ఏర్పాట్లు

- భక్తుల మౌలిక వసతుల కల్పన కోసం
- ఎమ్మెల్యే సహకారంతో 57లక్షల నిధులు మంజూరు
- మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి


విశాల భారతి ఇబ్రహీంపట్నం:



ఈనెల నవంబర్ 24న పౌర్ణమి నుండి ప్రారంభం అయ్యే ఆరుట్ల బుగ్గరామలింగేశ్వర స్వామి బుగ్గ జాతర సందర్భంగా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో రూ. 57 లక్షల నిధులు బుగ్గజాతర ఏర్పాట్లకోసం మంజూరు చేశారు. అందులో 25 లక్షల నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను,రూ.25 లక్షల నిధులతో నిర్మిస్తున్న అతిథిగృహ నిర్మాణ పనులను,7 లక్షల నిధులతో వాటర్ వర్క్స్ పనులు జరుగుతున్నాయి. పనులను పరిశీలించిన మంచాల్ మండల్ సహకార సంఘం చైర్మన్ వెదిరె హనుమంత్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తిక పౌర్ణమి నుండి ప్రారంభమై బుగ్గ జాతర. బుగ్గ రామలింగేశ్వర స్వామి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, మౌలిక వసతుల సౌకర్యాల కోసం ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బుగ్గరామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ అనంగల్లా యాదయ్య, ఆరుట్ల గ్రామ సర్పంచ్ శోభ కుమార్ ,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెదిరె సికిందర్ రెడ్డి ,కిసాన్ సెల్ మండల్ అధ్యక్షులు కావాలి బుగ్గరాములు, చెన్నారెడ్డిగూడ మాజీ సర్పంచ్ చీమల జంగయ్య యాదవ్ , గ్రామపంచాయతీ వార్డ్ సభ్యులు సజ్జిన్ ఇమ్రాన్ , ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మానిపాటి వెంకటేష్ ,పాండాల శ్రీనివాస్ గౌడ్ ,నూకం శేఖర్ ప్రజాగళం భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

గోదావరి పుష్కరాల పనులను వేగవంతం చేయాలి


- భక్తులకు ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి
- పనులను నిర్దేశిత గడువులోగా నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలి
- బాసర ఆలయ పునర్నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి.
- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



విశాల భారతి, నిర్మల్ ; గోదావరి నది పుష్కరాల నిర్వహణ, అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన పనులను వివిధ శాఖల అధికారులు సమన్వయంతో వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. పుష్కరాలకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని సూచించారు. గురువారం బాసర ఆలయ ఈఓ కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పుష్కరాల ఏర్పాట్ల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పుష్కరాల కోసం చేపట్టిన పనులన్నింటినీ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రతి శాఖాధిపతి తమ పరిధిలోని పనులను నిరంతరం పర్యవేక్షించాలని, నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పుష్కర ఘాట్ల నిర్మాణం, భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, భూసేకరణ తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. గోదావరి నదిలో ప్రస్తుత నీటిమట్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న పనుల పురోగతిని ఎప్పటికప్పుడు ఫొటోల రూపంలో పంపించాలని ఆదేశించారు. పనులకు సంబంధించి అవసరమైన అనుమతులు, ప్రభుత్వపరమైన నిర్ణయాలు పెండింగ్‌లో ఉంటే వాటిని తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. ఆలయ నిర్మాణ పనులను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. పుష్కరాల సందర్భంగా వచ్చే ప్రముఖుల వసతి కోసం చేపడుతున్న భవన నిర్మాణ పనులపైనా పలు సూచనలు చేశారు. అనంతరం బాసరలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని వివిధ అభివృద్ధి పనుల నిర్మాణాలకు అనువైన ప్రభుత్వ భూములను పరిశీలించారు. పరిసరాల్లో డంపింగ్ యార్డు ఏర్పాటుకు అనువైన స్థలాన్ని గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఖైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఇరిగేషన్ ఈఈ అనిల్, ఉద్యానవన శాఖ అధికారి రమణ, తహసీల్దార్ పవన్ చంద్ర, ఎంపీడీఓ రామకృష్ణ, సర్పంచ్ వెంకటేష్ గౌడ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నీట్ పరీక్ష విధానాన్ని రద్దు చేయాలి

- కేరళ ముఖ్యమంత్రికి ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ వినతి



ముషీరాబాద్, విశాల భారతి: నీట్ పరీక్ష విధానాన్ని రద్దు చేసి వైద్య విద్యలో ప్రవేశాల ప్రక్రియను రాష్ట్రాలకే అప్పగించాలని కోరుతూ దక్షిణ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ కేరళ ముఖ్యమంత్రి వి డి సతీషన్‌కి వినతిపత్రం అందజేశారు. గురువారం కేరళలోని హయత్ హోటల్‌లో జరిగిన విద్యా కార్యక్రమంలో సీఎంను ఆయన కలిశారు. ఈ సందర్భంగా గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం పేరుతో రాష్ట్రాల విద్యా రంగ స్వయం ప్రతిపత్తిని కేంద్రం దెబ్బతీస్తోందని విమర్శించారు. నీట్ పరీక్ష కారణంగా రాష్ట్రాల ఎంబీబీఎస్ సీట్ల కేటాయింపులో స్థానిక విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని, కోచింగ్ కేంద్రాల వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులపై ఆర్థిక భారం పడుతోందని పేర్కొన్నారు. నీట్ విధానాన్ని రద్దు చేసి రాష్ట్ర సిలబస్ ఆధారంగా రాష్ట్ర స్థాయిలో పరీక్షలు నిర్వహించాలని లేదా ఇంటర్మీడియట్ మార్కుల ఆధారంగా ఎంబీబీఎస్ సీట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. తమిళనాడు ప్రభుత్వం తీసుకొచ్చిన తరహాలో కేరళ ప్రభుత్వం కూడా నీట్ నుంచి మినహాయింపు కోరుతూ చట్టం తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కేరళ ఐయుఎంఎల్ ఎమ్మెల్యేనబీయోద్దీన్, దక్షిణ జనతా పార్టీ కేరళ ఇన్‌చార్జి దర్శన్, ద్రవిడ సిటీ మూవ్‌మెంట్ నాయకుడు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా బాలల దినోత్సవం

- పిల్లలే దేశ భవిష్యత్తుకి పునాదులు
- ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య ఆరోగ్యం
- పోషకాహారం రక్షణ కల్పించడం ప్రభుత్వ బాధ్యత
- రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు ప్రేమలత అగర్వాల్
- జిల్లా సంక్షేమ అధికారి శాంతి శ్రీ

విశాల భారతి ఇబ్రహీంపట్నం



పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళా, శిశు, వికలాంగులు వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల సమన్వయంతో ఈ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు ప్రేమలతా అగర్వాల్ ముఖ్య అతిథిగా హాజరై పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలే దేశ భవిష్యత్తని, ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య, ఆరోగ్యం, పోషకాహారం, రక్షణ కల్పించడం ప్రభుత్వ బాధ్యతని పేర్కొన్నారు. పిల్లల హక్కులను పరిరక్షిస్తూ వారి సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. వివిధ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, శిశు సంరక్షణ సంస్థలు, బాల రక్షా భవన్‌కు చెందిన పిల్లలు ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, నృత్యాలు, నాటికలు, ప్రసంగాలతో తమ ప్రతిభను ప్రదర్శించారు. బాలల హక్కులు, రక్షణ, ఆరోగ్యం, పోషణ, విద్య ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన డ్రాయింగ్, వ్యాసరచన, పాటలు, క్రీడా పోటీల్లో విజేతలైన పిల్లలకు బహుమతులు అందజేశారు. బాలల దినోత్సవం సందర్భంగా పిల్లల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, సామాజిక అవగాహన పెంపొందించేలా పలు కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పిల్లలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేసి వేడుకలను ముగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శాంతి శ్రీ, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు ప్రేమలతా అగర్వాల్, సైబరాబాద్ మహిళా భద్రతా విభాగం డీసీపీ కట్టా శ్రీదేవి, జిల్లా విద్యాధికారి పూర్ణచందర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి, జిల్లా కార్మిక అధికారి వెన్నెల, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సభ్యులు రవి, బాలల సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ కట్టా నరేందర్ రెడ్డి, జువైనల్ జస్టిస్ బోర్డు సభ్యులు వాసు, సీడబ్ల్యూసీ సభ్యులు, బాల రక్షా భవన్ కోఆర్డినేటర్ రోజా, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ప్రవీణ్, సీడీపీఓలు, జ్యోత్స్నా సఖి ఇన్‌చార్జి అధికారి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, పిల్లలు, సీసీఐ సంస్థల ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

సీనియర్ల ఐక్యతతో ఆత్మీయ వన సమారాధన

- సమాజానికి సీనియర్ సిటిజన్స్ ఆదర్శంగా నిలవాలి : కొప్పుల నర్సింహారెడ్డి



విశాల భారతి, ఎల్‌బీనగర్: మన్సూరాబాద్‌లోని ఎం.ఈ. రెడ్డి ఫంక్షన్ హాల్‌లో హయత్‌నగర్, నాగోల్ సర్కిళ్ల సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాస ఆత్మీయ వన సమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొప్పుల నర్సింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొప్పుల నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. సీనియర్ సిటిజన్స్ అందరూ ఐక్యంగా ముందుకు వచ్చి ఇలాంటి ఆత్మీయ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. సమాజంలో సీనియర్ సిటిజన్స్ పాత్ర ఎంతో కీలకమని, కుటుంబాల్లో మంచి విలువలు, సంస్కారాలను పెంపొందించడంలో వారు ముఖ్యపాత్ర పోషిస్తున్నారని అన్నారు. సమాజ అభివృద్ధికి దోహదపడే మరిన్ని మంచి కార్యక్రమాలను నిర్వహిస్తూ భావితరాలకు ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కల్లెం నవజీవన్ రెడ్డితో పాటు వివిధ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ల ప్రతినిధులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సీనియర్ల ఐక్యత, ఆత్మీయత, కుటుంబ విలువలు, సమాజ శ్రేయస్సు అనే సందేశంతో కార్యక్రమం ఆహ్లాదకరంగా సాగింది.

సీపీఐ సిసెక్షన్ శాఖ నూతన కమిటీ ఎన్నిక



విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ : రావి నారాయణరెడ్డి కాలనీ ఫేజ్ 3లో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) సిసెక్షన్ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి, అబ్దుల్లాపూర్‌మెట్ మండల కార్యదర్శి కామ్రేడ్ అజ్మీరా హరిసింగ్ నాయక్, మండల సహాయ కార్యదర్శులు కేతరాజు నరసింహ, ఏషాల నరసింహ హాజరై సమావేశంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా సిసెక్షన్ శాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శాఖ కార్యదర్శిగా కామ్రేడ్ కడారి వెంకటయ్య, సహాయ కార్యదర్శిగా ఎలక్ట్రీషియన్ రాజు ఎన్నికయ్యారు. మొత్తం పది మందితో నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను నాయకులు అభినందిస్తూ పార్టీ బలోపేతానికి క్రమశిక్షణతో, ఐక్యతతో పనిచేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

ప్రభుత్వ విద్యాసంస్థల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టాలి

- విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, మెరుగైన వసతులు కల్పించాలి
- బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గ్యార మల్లేష్



విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్ : రంగారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ గురుకులాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ స్కూళ్లలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం, పరిశుభ్రమైన తాగునీరు, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని బీఎస్పీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి గ్యార మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం దొడ్డి శ్రీనివాస్ నేతృత్వంలో బీఎస్పీ నాయకులు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు వెళ్లి జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) శారదాదేవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దొడ్డి శ్రీనివాస్, గ్యార మల్లేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు పేద, బహుజన విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎంతో కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారి ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కొన్ని వసతి గృహాల్లో ఆహార నాణ్యత, పరిశుభ్రత, మౌలిక వసతుల నిర్వహణపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని, ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలలు, మోడల్ స్కూళ్లలో ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేసి సమగ్ర తనిఖీలు నిర్వహించాలని కోరారు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, సురక్షితమైన తాగునీరు, సరిపడా మరుగుదొడ్లు, స్నానపు గదులు, పరిశుభ్రమైన వంటశాలలు ఏర్పాటు చేయాలని సూచించారు. నాణ్యత లేని ఆహార పదార్థాలను సరఫరా చేసే కాంట్రాక్టర్లతో పాటు విధుల్లో నిర్లక్ష్యం వహించే వార్డెన్లు, సంబంధిత అధికారులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని, ప్రతి వసతి గృహంలో ఫుడ్ కమిటీలు ఏర్పాటు చేసి ఆహార నాణ్యత, వసతి సౌకర్యాలను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. హాస్టళ్లలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, తనిఖీల నివేదికలను ప్రజలకు, విద్యార్థుల తల్లిదండ్రులకు అందుబాటులో ఉంచాలని కోరారు. పేద విద్యార్థులు ప్రభుత్వ వసతి గృహాలపై ఆధారపడి విద్యను అభ్యసిస్తున్నారని, వారి భవిష్యత్తుతో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించ కూడదని నాయకులు స్పష్టం చేశారు. విద్యాబోధనతో పాటు నాణ్యమైన ఆహారం, సురక్షితమైన వసతి, పరిశుభ్రమైన వాతావరణం కల్పించినప్పుడే ప్రభుత్వ విద్యా వ్యవస్థ లక్ష్యం నెరవేరుతుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఈ సమస్యలపై తక్షణమే స్పందించి అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ పల్లాటి రాములు, జిల్లా ఉపాధ్యక్షులు అనంత రాములు, జిల్లా మహిళా కన్వీనర్ కంబాలపల్లి శాంత, జిల్లా కార్యవర్గ సభ్యులు చిత్రం కృష్ణ, జిల్లా సోషల్ మీడియా యంజాల ప్రహ్లాద్, ఇబ్రహీంపట్నం అసెంబ్లీ ఇంచార్జ్ వంగల కృష్ణ ప్రసాద్, బంగారుగళ్ల మహేందర్, వివిధ నియోజకవర్గాల ఇంచార్జులు, అసెంబ్లీ అధ్యక్షులు, డివిజన్ నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సైబరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- సైబరాబాద్ మూవ్స్–2026 పోస్టర్‌ను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్
- నగర రవాణా అభివృద్ధికి ప్రజలు, నిపుణులు భాగస్వాములు కావాలని పిలుపు

సైబరాబాద్ - విశాల భారతి

నగర రవాణా వ్యవస్థను మరింత మెరుగుపరిచి, సురక్షితమైన, సమర్థవంతమైన ప్రయాణ సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న 'సైబరాబాద్ మూవ్స్-2026' పోస్టర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం టిహబ్‌లో ఆవిష్కరించారు. ఈ నెల 26, 27, 28 తేదీల్లో మూడు రోజులపాటు నిర్వహించనున్న ఈ అర్బన్ మొబిలిటీ సదస్సుకు 'కమ్, మేక్ యువర్ మూవ్' అనే నినాదాన్ని ఖరారు చేశారు. నగర రవాణా భవిష్యత్తు రూపకల్పనలో ప్రజలు, నిపుణులు, విద్యార్థులు భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దాలంటే రహదారి భద్రత, ట్రాఫిక్ క్రమశిక్షణ, సమీకృత ప్రజా రవాణాకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖలు, రవాణా నిపుణులు, పట్టణ ప్రణాళిక నిపుణులు, విద్యాసంస్థలు సమన్వయంతో పనిచేస్తే నగర ట్రాఫిక్ సమస్యలకు ఆచరణాత్మక పరిష్కారాలు లభిస్తాయని తెలిపారు. సైబరాబాద్ పోలీస్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్, డబ్ల్యూఆర్ఐ ఇండియా సంయుక్తంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నాయి. ఇందులో భాగంగా ఇప్పటికే సైబరాబాద్ పరిధిలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు 74 కీలక జంక్షన్లను అభివృద్ధి చేయాలని గుర్తించారు. అలాగే 400కు పైగా విద్యాసంస్థల్లో 3.5 లక్షల మంది విద్యార్థులకు రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ జి. సృజనతో పాటు పలువురు పోలీస్ అధికారులు, ఎస్సీఎస్సీ ప్రతినిధులు పాల్గొన్నారు. సురక్షితమైన, పర్యావరణహితమైన, సమ్మిళిత నగర నిర్మాణానికి ప్రజా రవాణా వ్యవస్థ కీలకమని, సైబరాబాద్ మూవ్స్-2026 సదస్సులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి కోరారు.

ప్రజల భద్రతకు భరోసా.. చందానగర్‌లో 150 సీసీ కెమెరాలు



- రూ.18 లక్షలతో నిఘా వ్యవస్థ ఏర్పాటు
- ఎనిమిది మంది దాతల ఉదారత
- క్రిస్టల్ గార్డెన్‌లో ప్రారంభోత్సవం

చందానగర్ - విశాల భారతి

ప్రజల భద్రతకు మరింత భరోసా కల్పించేందుకు చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 150 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. గురువారం చందానగర్‌లోని క్రిస్టల్ గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో శేరిలింగంపల్లి డీసీపీ సిహెచ్.శ్రీనివాస్, ఏసీపీ శ్రీనివాస్ కుమార్ కెమెరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, ఎస్సైలు, సిబ్బందితో పాటు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, వ్యాపారులు, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులు కలిపి సుమారు 300 మంది పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం...


సీసీ కెమెరాల ఏర్పాటుకు ఎనిమిది మంది దాతలు మొత్తం రూ.18 లక్షల ఆర్థిక సహకారం అందించారు. మిర్యాల రాఘవరావు, వెర్టెక్స్ కన్‌స్ట్రక్స్ రూ.3 లక్షల చొప్పున, రాగం నాగేందర్ యాదవ్ రూ.2.50 లక్షలు, రమణమూర్తి, గోపాల్, రఘుపతి రెడ్డి, రాధాకృష్ణ రూ.2 లక్షల చొప్పున, ప్రేమ్ కుమార్ రూ.1.50 లక్షలు అందించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణకు, నిందితులను గుర్తించేందుకు దోహదపడుతుందని పోలీసు అధికారులు తెలిపారు. కార్యక్రమ విజయవంతానికి సహకరించిన దాతలు, కాలనీ సంక్షేమ సంఘాలు, వ్యాపారులు, ప్రజాప్రతినిధులు, స్థానికులకు చందానగర్ పోలీసులు కృతజ్ఞతలు తెలిపారు.



అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ పత్రాల పంపిణీ

కూకట్ పల్లి విశాల భారతి:

కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్ పత్రాలను మానసనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అర్హులైన లబ్ధిదారులకు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలను అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తామని నాయకులు తెలిపారు. పేద ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించడం, వృద్ధులకు అండగా నిలవడం, అర్హులైన నిరుపేదలకు సంక్షేమ ఫలాలు అందించడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గోపి, సర్పంచ్ గోపి నాయక్, ఉప సర్పంచ్ హీరు, మాజీ సర్పంచ్ మాన్య, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు జయరాం, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గండిపేటలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

100 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను 160 కేవీఏకు పెంపు.. త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరాకు ఏర్పాట్లు



రాజేంద్రనగర్, విశాల భారతి : ప్రజలకు నిరంతరాయంగా, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంతో పాటు స్థానికంగా నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ప్రజాబాట-బస్తీబాట కార్యక్రమంలో భాగంగా గురువారం ఇబ్రహీంబాగ్ డివిజన్ పరిధిలోని గండిపేటలో నార్సింగి విద్యుత్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి విద్యుత్ సరఫరా పరిస్థితులను పరిశీలించారు. డీఈ రమేష్ చంద్ర ఆధ్వర్యంలో ఏఈ, విద్యుత్ శాఖ సిబ్బంది స్థానిక ప్రజల అవసరాలను గుర్తించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు. పెరుగుతున్న విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం ఉన్న 100 కేవీఏ సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్‌ను 160 కేవీఏ సామర్థ్యానికి పెంచే పనులను ప్రారంభించారు. దీంతో అధిక విద్యుత్ వినియోగ సమయంలో తలెత్తుతున్న లోడ్ సమస్యలకు పరిష్కారం లభించనుంది. అదేవిధంగా సింగిల్ ఫేజ్ విద్యుత్ సరఫరాను త్రీ ఫేజ్‌గా మార్చేందుకు 95 చదరపు మిల్లీమీటర్ల ఎల్‌టీ ఏబీ కేబుల్ ఏర్పాటు పనులు చేపట్టారు. ఈ పనులు పూర్తయితే గృహాలు, ఇతర విద్యుత్ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి రానుంది. ఈ సందర్భంగా డీఈ రమేష్ చంద్ర మాట్లాడుతూ ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను గుర్తించి, క్షేత్రస్థాయిలోనే పరిష్కరించడమే ప్రజాబాట-బస్తీబాట కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు శాఖ తరఫున నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ, నార్సింగి విద్యుత్ శాఖ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

సంగీతను ప్రభుత్వం ఆదుకోవాలి

- తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు



ముషీరాబాద్, విశాల భారతి: నిమ్స్ ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్న ఆదివాసి ఎరుకల జాతికి చెందిన ఇద్దరు బిడ్డల తల్లి బిజిలి సంగీతను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు డిమాండ్ చేశారు.గురువారం నిమ్స్‌లో సంగీతను, ఆమె కుటుంబ సభ్యులను రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లోకిని గోపి పరామర్శించి ధైర్యం చెప్పారు. కుటుంబ కలహాలు, వేధింపుల నేపథ్యంలో నవంబర్ 18న నిర్మల్ పోలీస్ స్టేషన్‌లో పోలీసులు భర్త ఆడపడుచులను మందలించి కుటుంబ సభ్యులను కలిపే ప్రయత్నంలో భర్త ఆడపడుచులు చేసిన ఇబ్బందులను తట్టుకోలేక చెప్పుకోలేక పోలీసులు చూస్తుండగానే ఐదో అంతస్తు నుంచి సంగీత దూకడం బాధాకరమన్నారు. ఈ ఘటనలో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయని ప్రస్తుతం నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుందని తెలిపారు. సంగీతకు ఏదైనా జరిగితే దానికి పూర్తి బాధ్యత భర్త ఆడపడుచులు పోలీసులదేనని పేర్కొన్నారు.ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, సంగీతకు మెరుగైన వైద్యం అందించి ఆమె ఇద్దరు పిల్లల భవిష్యత్తుకు ప్రభుత్వం భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జియా శ్రీనివాస్, కుర్ర మల్లేష్, బిజిలి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఇందిరాగాంధీ


- త్రాగునీరు సాగునీరు ప్రాజెక్టు పథకాలు
- ఇందిరమ్మ ఇండ్లు నేడు అమలు.. రిటైర్డ్ జిహెచ్ ఎంఈఓ పి మహేందర్





విశాల భారతి ఇబ్రహీంపట్నం: భారతదేశ తొలి మహిళ ప్రధానమంత్రి భారతరత్న భారత దేశ స్వతంత్ర అనంతరం తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఏకైక పుత్రిక ఇందిరా ప్రియదర్శిని జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన రిటైర్డ్ జిహెచ్ఎం ఎంఈఓ పోచం బావి మహేందర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గరీబ్ హటావో, బ్యాంకుల జాతీయకరణము పారిశ్రామిక అభివృద్ధి త్రాగునీరు సాగునీరు ప్రాజెక్టుల వంటి పథకాలు ఇందిరమ్మ, ఇందిరమ్మ ఇండ్లు నేడు అమలులో ఉన్నాయని అన్నారు. పంచవర్ష ప్రణాళికలు పాకిస్తాన్ లో యుద్ధం వంటి అంశాలు ఇందిరాగాంధీ హయాంలో జరిగాయని గుర్తు చేశారు. ఉక్కు మహిళగా పేరుగాంచిన ఇందిరాగాంధీ తన సొంత అంగరక్షకులచే అధికార నివాసంలో కాల్పులకు గురై మరణించిన విషయాన్ని దురదృష్టకరమైన సంఘటన భావించి, ఇందిరాగాంధీ ఆశయాలను సాధించాలని కోరారు.


పసిఫికా హిల్ క్రెస్ట్ అపార్ట్‌మెంట్స్‌లో మంటల బీభత్సం



రాజేంద్రనగర్, విశాల భారతి : నార్సింగిలోని పసిఫికా హిల్ క్రెస్ట్ అపార్ట్‌మెంట్స్‌లో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకోవడంతో తీవ్ర కలకలం రేగింది. అపార్ట్‌మెంట్‌లో ఒక్కసారిగా చెలరేగిన మంటలు క్రమంగా పై అంతస్తులకు వ్యాపించి 12వ అంతస్తు నుంచి 18వ అంతస్తు వరకు విస్తరించాయి. దీంతో అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న వారంతా తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఉన్నట్టుండి మంటలు పెద్దఎత్తున వ్యాపించడంతో ఏం జరుగుతుందో అర్థంకాక నివాసితులు ఆందోళనకు గురయ్యారు. అగ్నిప్రమాద సమాచారం అందుకున్న అగ్నిమాపక, అత్యవసర సేవల సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలు మరింత విస్తరించకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టి, వాటిని అదుపులోకి తీసుకువచ్చేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఎత్తైన అంతస్తుల్లో మంటలు వ్యాపించడంతో సహాయక చర్యలు సవాలుగా మారాయి. ప్రస్తుతం అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు చర్యలు కొనసాగిస్తున్నారు. ఈ ప్రమాదానికి గల కారణాలు, ఎంతమేర ఆస్తి నష్టం సంభవించింది, ఎవరైనా గాయపడ్డారా అనే వివరాలు ఇంకా అధికారికంగా వెల్లడికావాల్సి ఉంది. అగ్నిప్రమాదంతో నార్సింగి ప్రాంతంలో ఒక్కసారిగా ఉత్కంఠ నెలకొంది.

ఆరోగ్యం క్షీణించడంతో లక్ష్మీ గారి నిరాహార దీక్ష విరమణ

రాజేంద్రనగర్, విశాల భారతి : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ అధ్యాపకురాలు తేజశ్రీకి న్యాయం చేయాలని కోరుతూ ఆమె తల్లి లక్ష్మీ చేపట్టిన నిరాహార దీక్షను ఆరోగ్యం క్షీణించడంతో విరమించారు. దీక్ష కొనసాగిస్తున్న క్రమంలో ఆమె ఆరోగ్య పరిస్థితి అందోళనకరంగా మారడంతో విశ్వవిద్యాలయ అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు ఆమెను కలిసి పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని, తేజశ్రీకి న్యాయం జరిగేలా తమ వంతు కృషి చేస్తామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, ఉద్యోగులు మాట్లాడుతూ తేజశ్రీ ఇచ్చిన ఫిర్యాదును రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. విచారణ కమిటీపై నమ్మకం ఉంచాలని లక్ష్మీకి సూచించారు. విచారణ పూర్తయ్యే వరకు విశ్వవిద్యాలయ ఉపకులపతిని విధుల నుంచి తప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతామని స్పష్టం చేశారు. తేజశ్రీకి న్యాయం జరిగేంత వరకు విశ్వవిద్యాలయంలో తమ పోరాటాన్ని కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం టాసా అధ్యక్షుడు డాక్టర్ కె. పవన్ చంద్రారెడ్డి లక్ష్మీకి నిమ్మరసం అందించి నిరాహార దీక్షను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో టాసా ప్రధాన కార్యదర్శి డాక్టర్ సల్ల సౌజన్య, ఉపాధ్యక్షుడు జె.కమలాకర్, సంయుక్త కార్యదర్శి రమేష్, కోశాధికారి డాక్టర్ పి.ప్రశాంత్, బోధనేతర ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి జైరాం, సంయుక్త కార్యదర్శి పరమేశ్, కార్యదర్శి రాజు, త్రివేణి, విద్యార్థి నాయకులు రాజ్‌కుమార్, కామ్రేడ్, సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు.



ఆ తప్పునేనెప్పటికీ

చేయను

‘అక్క’ వెబ్ సిరీస్ ప్రమోషన్‌లో భాగంగా దక్షిణాది సంప్రదాయంపై, అలాగే దక్షిణాదికి చెందిన ఓ అగ్ర హీరో సినిమాపై రాధికా ఆప్టే చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేకెత్తించాయి. ఆ సమయంలో ఆమె పక్కనే కీర్తి సురేశ్ కూడా ఉండటం, నవ్వుతూ ఆమె మాటలు వినడం కూడా విమర్శలకు కారణమైంది. దీనిపై తాజాగా కీర్తి సురేశ్ స్పందించారు. తన తాజా సినిమా ‘సత్యవాన్ సావిత్రి’ సినిమా ప్రమోషన్‌లో భాగంగా రాధిక ఆప్టే మాటలను ఆమె ప్రస్తావిస్తూ ‘సినిమాలో మేనమామతో పెళ్లి గురించి రాధిక ఆప్టే ఏ ఉద్దేశంతో మాట్లాడారో అప్పుడు నాకర్థం కాలేదు. ఆమె మన దక్షిణాది సాంప్రదాయం గురించి మాట్లాడుతున్నదని ఆ తర్వాత అర్థమైంది. ఉత్తరాది వాళ్లకు మన సాంప్రదాయాల గురించి తెలియకపోవచ్చు. నావరకూ నేను మన సంస్కృతిని ఎప్పటికీ తక్కువ చేసి మాట్లాడను’ అంటూ వివరణ ఇచ్చారు కీర్తి సురేశ్.



Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gangarapu Vijay. RNI No APTEL/2010/32877.